
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 03, జనవరి 2025 16 పేజీలు



# వరాహావతారంలో వరాలిచ్చిన రామయ్య

16వ పేజీలో...



# ఉపాధి హామీ పథకంలో...జల సంరక్షణ పనులకు.. ప్రాధాన్యత

- వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు
- ఇంకుడు గుంతల నిర్మాణం
- భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా చర్యలు
- ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు

ప్రభాతవార్త, ఖమ్మం
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో ఎంతోమంది పేద కూలీలకు ఉపాధి కలుగుతుంది. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో ప్రతి సంవత్సరం నూతన పనులు చేపడుతుండడంతో గ్రామాల్లో ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరించ బడుతున్నాయి. పథకం సత్ఫలితాలను సాధిస్తుండడంతో కొత్త పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలలో ఉపాధి పథకం కింద పనులు ప్రారంభమవుతాయి. వేసవి కాలం మొత్తం పనులు ముమ్మరంగా కొనసాగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ఉపాధి పనులు నిలిపివేస్తారు. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ రకాల పనులు కూలీలతో చేయిస్తుండడంతో పరిష్కారం అవుతున్నాయి.



2వ పేజీలో...

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిమాండ్‌కు అనుగుణంగా మెనూ ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ ఆవరణలో క్యాంటీన్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- కలెక్టరేట్ లోని క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జనవరి 2, ప్రభాతవార్త :
ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కూర్చొని టీ త్రాగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకుల తో, డిఆర్డిఓతో మాట్లాడుతూ, ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి

2వ పేజీలో...





9లో..

# విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ నైపుణ్యం మెరుగుపరచాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలతో పాటు కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.

# కావడిగుండ్లకు సబ్‌స్టేషన్

- రూ.3.7 కోట్ల మంజూరుకు ఉత్తర్వులు
- తీరనున్న గిరిజనుల విద్యుత్ వెతలు
- 7న వినాయకపురంలో పరిష్కార వేదిక



12వ పేజీలో...

## ఉపాధి పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

పనులు ప్రారంభించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నత అధికారులకు అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు పంపి ఆ తర్వాత పనులు మంజూరు కాగానే ఒక్కటొక్కటిగా గ్రామాల్లో చేపట్టడం సర్వసాధారణం. జాబ్ కార్డు కలిగిన కూలీలంతా ఈ పనుల్లో భాగస్వామ్యమై ప్రభుత్వము నిర్ణయించిన నిబంధనల ప్రకారం వేతనాలను పొందుతున్నారు. ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్త పనులు చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. జల సంరక్షణ పథకంలో భాగంగా గ్రామాల్లోని కూలీలతో పలు పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. గ్రామ సభల్లో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరుకు అధికారులకు పంపారు. ఈ నేపథ్యంలో భూగర్భ జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. జాబ్ కార్డులు కూడా అందజేశారు. నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవిలో భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో తాగు సాగునీటి సమస్య ఏర్పడుతుంది. బోర్లు, బావుల్లో కూడా నీటిమట్టం అడుగంటడంతో తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం జల సంరక్షణ పథకాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు చేసేందుకు నిర్ణయించి మార్గదర్శకాలను సైతం జారీ చేసింది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తున్నారు. నీరు రోడ్లపై వృధాగా ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా వర్షపు నీరు ఇంకుడు గుంతల్లో ఇంకిపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో కూడా నీటి నిల్వ కుంటలు నిర్మించేందుకు జల సంరక్షణ పథకం కింద అమలు చేయనున్నారు. ఈ సంవత్సరం నీటి నిల్వ కుంటలు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అంతేకాకుండా చేతిపంపుల వద్ద గృహాల్లో వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేసేందుకు నిర్ణయించారు. ఖాళీ స్థలాల్లో చిన్నచిన్న కందకాల నిర్మాణము చేపట్టనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో చిన్న కుంటలు నిర్మించనున్నారు. ఈ పనుల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉపాధి పథకం కింద చేపట్టే ఈ పనులు భావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రయోజనం కలగాలని ఉద్దేశంతో ఈ ఏడాది కొత్త పనులకు శ్రీకారం చుట్టింది. వర్షపు నీటిని వృధా కానివ్వకుండా నిల్వ చేసేందుకు చేస్తున్న కృషిలో భాగంగానే కొత్త పనులు ప్రారంభిస్తున్నారు. జల సంరక్షణ పథకంలో భాగంగా తెలంగాణ సంబరాల సందర్భంగా పనులను అధికారులు కేటాయించారు. ఒక్కొక్క మండలానికి ఐదు ఫారం ఫండ్స్, ఒక్కొక్క మండలానికి రెండు చొప్పున బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్స్, మండలానికి ఒక చెక్ డ్యాం, మండలానికి రెండు చొప్పున రాకు పిల్ డ్యాములు, మండలానికి ఒకటి చొప్పున ఓపెన్ వెల్ కేటాయించారు. వీటిని నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కేటాయించిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు, ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు , ఉపాధి పథక సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ ఈజీఎస్ పనులు సత్వరమే చేపట్టి పూర్తిగా వించాలని సూచిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పారదర్శకత ఉండాలని సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులు చేపడుతుండడంతో గ్రామాలకు మహర్దశ కలగడంతో పాటు ఎంతోమంది కూలీలకు ఉపాధి కలుగుతుంది.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు

*నడిగూడెం, జనవరి 2, ప్రభాతవార్త*

ప్రభుత్వము యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించి రాయితీపై రైతులకు తిరిగి వ్యవసాయ పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఏ ఏ పరికరాలు అవసరము అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వము కొంతకాలం పాటు యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసి ఆ తర్వాత చేతులెత్తేసింది. దీంతో మధ్యలోనే యంత్ర పరికరాలు రాయితీపై ఇవ్వడం నిలిపివేశారు. ఈ క్రమంలో రైతుల్లో ఆశలు చిగురించాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతము గ్రామాల్లో ఎక్కువ శాతం మంది ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా రాయితీపై పవర్ పిల్లర్లు, హార్వెస్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, మామిడికాయలు తెంపే పరికరం, గడ్డి కత్తిరింపు, మొక్కజొన్న తొలిచే యంత్రాలు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. రైతులకు ఈ పరికరాల వినియోగంపై అవగాహన కల్పించ నున్నారు. ముందుగా సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడంతో పాటు ధరలు నిర్ణయించడం, సబ్సిడీ ఇవ్వాలి చర్చించనున్నారు. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి అర్హులకు రాయితీపై యంత్ర పరికరాలు అందజేయనున్నారు. ప్రభుత్వము సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

...ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

....మౌలిక వసతుల సదుపాయాలకు కృషి చేస్తాం

**మునుగోడు,జనవరి2,ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు ,తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యార్థు లకు సూచించారు.గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలను సందర్శించి తరగతి గదులను,వంటగదిని పరిశీ లించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 200 శాతం,మెస్ చార్జీలు 40 శాతం పెంచిన తమ ప్రభుత్వానిదేనని అన్నారు.మౌలిక సదుపాయాల కల్పనలో గురుకులాలలో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని, ఇందుకు అవసరమైన ప్రభుత్వానికి తన సూచనలు తెలియజేస్తానని,అదనపు తరగతి గదుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్ విద్యార్థు లతోనే తోటి విద్యార్థులకు భోజనం పంపిణి చేయించాలన్నారు. ఇకనుండి ప్రతి ప్రభుత్వ గురుకులాలను 15 రోజులకు ఒకసారి ఐఏఎస్ స్థాయి ఉన్నతాధికారులు సందర్శిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీలు ,తదితరులు ఉన్నారు.

## సాయినాథుడిని దర్శించుకున్న ఎఎస్పీ మౌనిక

...ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి మానసిక ప్రశాంతత పొందాలని దేవరకొండ సబ్ డివిజన్ ఏఎస్పీ మౌనిక అన్నారు.గురువారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని ఆమె దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎఎస్పీ మౌనిక మాట్లాడుతూ రెండో షిర్డీగా పిలవబడుతున్న చింతపల్లి శ్రీ సాయినాథుడి ఆలయాన్ని రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు దర్శించుకోవడం ఎంతో సంతోష కరమై విషయమని అన్నారు.తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆమె సాయిబాబాను కోరుకున్నట్లు తెలిపారు.మానవ సమాజం మనుగడలో అనునిత్యం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న మనిషి ప్రశాంతంగా లేకపోవడానికి కారణం ఆధ్యాత్మిక చింతన లేకపోవడ మేనని,ఇలాంటి దేవాలయాలను దర్శించుకున్నట్లయితే ఎంతో మానసిక ప్రశాంతత పొందవచ్చున్నారు. నల్లగొండ జిల్లాలోని ఆహ్లాదకరమైన మన చింతపల్లి మండల కేంద్రంలో సాక్షాత్తు శ్రీ షిరిడి సాయిబాబానే ఇక్కడ కొలువై ఉన్నట్లు ప్రతి ఒక్కరికీ అనిపిస్తుందని అన్నారు.ఎన్నో కష్ట నష్టాలు ఎదురైనప్పటికీ ఈ దైవ సన్నిధిలో ఒక గంటసేపు సేదతీరినట్లయితే ప్రతి మనిషికి మనశ్శాంతి కలుగుతుందని అన్నారు.ఈ ఆధ్మాత్మిక కార్యక్రమంలో సిఐ నవీన్‌కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య,ఆలయ కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి,కొమిరెడ్డి వెంకటయ్య, వూరె కృష్ణయ్య,తడకమళ్ల శ్రీను, అయ్యప్ప గురుస్వామి,గోవింద్ గిరి,తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు.కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన తాసిల్దార్

*మునగాల జనవరి 2 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు మునగాల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూమాత పై రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరపరాజు. రామ రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం, జనవరి 2, ప్రభాతవార్త*



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం కు అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి గాను దాత ముందుకొచ్చి గురువారం విరాళం ప్రకటించారు. నడిగూడెం కు చెందిన బొమ్మన బోయిన పద్మ కుమారుడు చందు రూ.10, 116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకన్న తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

## ఘన సన్మానం



**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఏపూరి తిరుపతమ్మ సుధీర్ నీ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పందిటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కష్టానికి మంచి ప్రతిఫలం దక్కిందని అన్నారు.మంచి కమిట్మెంట్ ఉన్న వ్యక్తి అని ఆయన అన్నారు . అంచలంచలుగా ఎదగాలని కోరారు.రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గంటేపంగు నాగార్జున, అశోక్ రాహుల్ , నవీన్ కుమార్, నగ్రుత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు
- బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి



కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్11 లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ సమావేశాన్ని







నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లైన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరులో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ స్మైల్11 కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్11 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ శ్రీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకొని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆపరేషన్ స్మైల్ పోలీస్ నోడల్ ఆఫీసర్ డిఎస్పి అబ్దుల్ రెహమాన్, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి గౌడ్, డీఎంహెచ్వో భాస్కర్ నాయక్, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, సీడబ్ల్యూసీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్, నాగరాజు, యేసు పాదం, శాస్త్రి, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఏహెచ్టీయూ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సైలు రమాదేవి, రాకేష్, తిరుపతి, నాగబిక్షం, రామకృష్ణ, సూర్యం, డివిజన్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఆపరేషన్ స్మైల్11 టీంలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బాధిత కుటుంబాలకు తమ్మినేని పరామర్శ



కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) : మండలంలో ఇటీవల కాలంలో సీపీఎం సభ్యులు, సానుభూతిపరులు మరణించారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆయా కుటుంబాల సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో కల్లూరిగూడెం సొసైటీ మాజీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్ మాతృమూర్తి వెల్లంపల్లి నాగమ్మ కుటుంబసభ్యులను, ముత్యాలగూడెం గ్రామంలోని తాటికొండ రామారావు కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన నాగమ్మ, రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతు నాగమ్మ మరణం తీరని లోటని అన్నారు. అనంతరం ముత్యాలగూడెంలో రామారావు అకాల మరణం కలచి వేసిందన్నారు. పార్టీ కార్యక్రమాలను రామారావు పకడ్బందీగా నిర్వహించేవాడని, నేడు మనమధ్యలో రామారావు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వై విక్రమ్, మల్లెల సన్మాతరావు, షేక్ బషీరుద్దీన్, జబ్బార్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు ఎర్రబోయిన భారతి, మండల కమిటీ సభ్యులు, మూడు గన్యానాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, జవ్వాజి శ్రీను, చిట్టూరి వెంకటేశ్వరరావు, వెంకటయ్య, పడిశాల శేషయ్య, ఎస్ కే బాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను, కృష్ణయ్య, తాళ్లూరి రవి, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

## మందుల వాడకంపై రైతులకు అవగాహన

### క్షేత్రసందర్శన చేపట్టిన ఏడీఏ, ఏవో



కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) : భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై, నారుకట్టలు పీఎస్బీ ద్రావణంలో ముంచే పద్ధతి, ప్రధాన పొలంలో వర్మీకంపోస్ట్ వెదజల్లే విధానం గురించి ఏడీఏ, ఏవో క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. మండలంలోని నాయకన్గూడెం, భగత్వీడు గ్రామాలలో ఏవో వాణితో కలిసి ఏడీఏ క్షేత్ర సందర్శన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ సరిత మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియా వినియోగించడం, వల్ల భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటు స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈపీఎస్బీ ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా నారుకట్టలు ముంచే పద్ధతి, పశువుల ఎరువుతో వర్మీకం పోస్ట్ కలిపి చల్లడంపై అవగాహన కల్పించారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20నుంచి 25 లీటర్ల నీటిలో 500మిల్లీలీటర్లు పిఎస్పీ ద్రావణం కలిపి ఎకరానికి సరిపడే నారుకట్టలను 20 నిమిషాలు ముంచి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీడీవో



కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) : మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారుల గుర్తింపు సర్వే ముమ్మరంగా కొనసాగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్రెడ్డి అన్నారు. గ్రామాలలో ప్రతి దరఖాస్తుదారుడు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఆయన గురవాయిగూడెం, కేశవాపురం, కిష్టాపురం, తురకగూడెం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి దరఖాస్తుదారుల ఇండ్లలోను పరిశీలించారు. యాప్లో పొందుపర్చిన విధంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. అవకతవకలకు చోటులేకుండా ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని, గ్రామంలో దరఖాస్తు చేసుకుని ప్రస్తుతం వేరే దగ్గర జీవించేవారి వివరాలు కూడా వెంటనే సేకరించే ఏర్పాట్లు చేసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఎంపీడీవోతో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, మాధవి, కుష పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) : 33కేవీ పెరికసింగారం ఫీడర్ పరిధిలో శుక్రవారం తీగలకింద పెరిగిన చెట్లు నరికే కార్యక్రమం చేపడుతున్న కారణంగా విద్యుత్సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాలేరు ఏఈ తావుర్యా గురువారం తెలిపారు. ఈ కారణంగా జక్కేపల్లి, పెరికసింగారం, గట్టుసింగారం, మల్లేపల్లి, గంటాతండా గ్రామాలలో ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఆన్లైన్ గేమ్లో డబ్బు పోగొట్టుకుని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) : ఆన్లైన్ గేమ్ వ్యసనంగా మారి ఓ యువకుడు డబ్బు పోగొట్టుకుని మనస్థాపంతో గురువారం ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. కూసు మంచి ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు.. మండలపరిధిలోని గైగొళ్లపల్లి గ్రామానికి చెందిన కోరట్ల అప్పయ్య కుమారుడు కోరట్ల ఉపేందర్ (32) కొన్ని నెలలనుంచి ఆన్లైన్ గేమ్లు ఆడుతుండేవాడు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా ఆన్లైన్ గేమ్ ఆడుతూ డబ్బు పోగొట్టుకున్నాడు. దీంతో మానసిక వత్తిడికి గురైన ఉపేందర్ తీవ్ర మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెంది గురువారం సుమూరు 11:40గంటల సమయంలో తమ ఇంటిముందు గదిలో ఫ్యాన్ హుక్కుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఉ ప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


IN THE COURT OF THE III-ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA HYDERABAD
O.S.NO. 527 OF 2021.

Between:
Mr. V. Venkateswara Rao, Hyderabad. ...Plaintiff.
And
Smt. G. Sarada @ V. Sarada, And Two others. ...Defendants.

To:
Smt. Gudimicheruvu Sarada @ Vangipurapu Sarada, W/o G.J. Vinaykumar, Aged: 34 Years, Occu: Housewife, H.No. 14-5-199, Gandhinagar Colony, KHAMMAM, Telangana State.
...Defendant No. I

WHEREAS the Plaintiff afore mentioned filed the above Suit against you for Cancellation of Sale Deed as Null And Void and the said case is posted to **07th January 2025** for your appearance.

You are hereby advised to appear on the said date i.e D/07th January 2025 at 10.30 AM before the said Hon'ble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

**Sd/- S. BALACHANDER**
Advocate
Plot No.63, Road No.I-C, Krishna Nagar Colony, N.F.C. Road, Moula-Ali, HYDERABAD-500 040.
Cell: 9866165456




# పర్యాటకులను బంధువుల్లా ఆహ్వానించాలి

**-దుమ్ముగూడెం మండలంలో పాతనారాయణరావుపేట, బొజ్జుగుప్ప గ్రామాల్లో పర్యటించిన ఐటిడిఏ పీవో**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మన గ్రామానికి వచ్చే పర్యాటకులను మన ఇంటి బంధువులను ఏ విధంగా లోపలికి ఆహ్వానిస్తామో నవ్వుకుంటూ మర్యాదపూర్వకంగా ఆహ్వానించి గిరిజన సాంప్రదాయంకు సంబంధించిన మర్యాదలు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. టూరిజం అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశించిన తరుణంలో గురువారం దుమ్ముగూడెం మండలంలోని పాత నారాయణపేట గ్రామంలో పర్యాటకుల కోసం తయారు చేస్తున్న ప్రదేశాలను ఐటిడిఏ పీవో బీ.రాహుల్ పరిశీలించారు. గ్రామం సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఏ విధముగా అతిథి మర్యాదలు చేస్తారన్న విషయాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే అతిధులకు తప్పనిసరిగా గిరిజన సాంప్రదాయ ప్రకారము లోపలికి ఆహ్వానించి ఆచార వ్యవహారాలకు సంబంధించిన విషయాలు వారికి తెలియజేయాలని, ఊరి



యొక్క కట్టుబాట్లు,పురాతన కాలము నాటి నివసిస్తున్న ఇండ్లు మరియు గిరిజనుల పంట పొలాలు ఔషధాలకు సంబంధించిన మొక్కలు గిరిజన వంటకాలు తయారుచేసి వాటి యొక్క విశిష్టత గురించి తప్పనిసరిగా వారికి తెలియజేయాలని అన్నారు. వచ్చే పర్యాటకులకు ఏమాత్రం అలసట నీరసం కలగకుండా వారికి తప్పనిసరిగా వివిధ కల్చర్ కు సంబంధించిన ప్రోగ్రాములు వారికి చూపెట్టి వాటిలోని సారాంశాన్ని తప్పనిసరిగా వారికి తెలియజేయాలని, వివిధ ఆకుకూరలు మరియు ఔషధ గుణాలు కలిగిన ఆకుకూరలతో తయారుచేసిన వంటకాలు వారికి వడ్డించిన తర్వాత ఆకుకూరలకు సంబంధించిన గుణగణాలు గురించి విశిష్టత గురించి పూర్తిస్థాయిలో వివరించాలని అన్నారు. అనంతరం పాత నారాయణపేట లోని ఆర్చరీ క్రీడా స్థలము, బొజ్జు గుప్పలోని చెరువులో బోట్ షికారు, మొక్కజొన్న, వేరే ఇతర పంటలను పరిశీలించి పంటలు ఏ విధంగా పండిస్తున్నది పర్యాటకులకు వివరించాలని, పర్యాటకులకు అందించే ఆహారము పరిశీలించారు. న్యాచురల్ గా పెంచుకునే పశుసంపద గురించి కూడా వారికి తెలియజేయాలని, తాతల కాలం నుండి ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని వారికి తెలియజేస్తూ ఏ విధముగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారో, అదే మర్యాదపూర్వకంగా తిరిగి వారిని పంపించాలని అన్నారు. పర్యాటకానికి అణువుగా నిర్మాణం చేపడుతున్న మంచెలు మరియు ఆర్చరీ, స్వాగత ద్వారాలు ఐదో తారీకు వరకు పూర్తి కావాలని, పర్యాటకులకు ఎదుర్కొన్న దగ్గర నుండి ఈ స్థలాలను విశిష్టతను తెలపడానికి తప్పనిసరిగా గైడును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ప్రదేశంలో ప్లాస్టిక్ ను మాత్రం పూర్తిగా నిషేధించాలని అన్నారు. ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపీఎంలు హేమంత్ ని, సుకన్య, కిషోర్, నాగేశ్వరరావు సెక్రెటరీ స్రవంతి, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 31 మంది లబ్ధిదారులకు 31,03,596ల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వారికి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కే.నర్సింహారావు, పలువురు కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరాహావతారంలో దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారు వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వరాహావతారంలో అలంకరించిన స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఉన్న స్టేజీ వద్ద సింహాసనంపై కూర్చోబెట్టారు. అనేకమంది భక్తులు వరాహావతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం హరికథ కాలక్షేపం, సాయంత్రం స్వామి వారికి కోలాటాలు, వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా తిరువీధి సేవ నిర్వహించారు. ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరి రవి కుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వాముల ఇరుముళ్ల కార్యక్రమం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని దండుపేట అయ్యప్పస్వామి వారి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకున్న అయ్యప్పదీక్షను చేపట్టిన మాలధారులు తమ దీక్షను ముగించుకుని గురువారం ఇరుముళ్ల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మాలధారులకు సంబంధించిన అనేకమంది బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితులు వచ్చి అయ్యప్పస్వాముల ఇరుముళ్ల కార్యక్రమాన్ని తిలకించారు. అయ్యప్పస్వాముల శరణుఘోషతో చర్ల మండలంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం మాలధారులు తమ ఇరుముళ్లను తలపై పెట్టుకుని శబరియాత్రకు పయనమయ్యారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలి

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి అన్నారు.సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రాంతి విశ్వవిద్యాలయం నందు "మహిళల విద్యసావిత్రిబాయి పూలే కృషి" అంశంపై డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ స సందర్భంగా యం.జ్యోతి మాట్లాడుతూ, మహిళలకు విద్యా అవసరం యొక్క ప్రాధాన్యతను గమనించిన సావిత్రిబాయి పూలే అనేక అవమానాలు భరించి మహిళకు విద్య నేర్పించేందుకు కృషి చేసిందని, ఆనాడు ఉన్న మూఢాచారాలకు, బాల్యవివాహాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె తన భర్త జ్యోతిబాయ్ పూలేతో కలిసి సంస్కరణ ఉద్యమంలో పాల్గొన్నదని అన్నారు. ఆమె కుల వ్యవక్షతకు వ్యతిరేకంగా, మహిళ హక్కుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిందని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నేడు విద్య అనేక కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో మహిళలు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.. సమాజాభివృద్ధిలో మహిళల విద్య కీలకమైనదని ఆమె అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేస్తున్న కృషికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ నాదెళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఏ. జె. గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ దేవి గడ్డం నాగలక్ష్మి, డి .అశ్వితి తదితరులు పాల్గొన్నారు. డెబిట్ కాంపిటీషన్ కు న్యాయ నిర్ణీతలుగా పూర్ణిమ, గౌతమీలు వ్యవహరించారు. కాంపిటేషన్లో విజేతలుగా నిలిచిన వారికి ఐద్వా పట్టణ కమిటీ తరఫున షీల్డ్ లు బహుకరించారు.



## ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్లు అమలు చేయాలి


**-జిసిసి హమాలీ కార్మికుల మెరుపు సమ్మె**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

2024 లో జరిగిన జిసిసి సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన సమ్మెను సిఐటియు పట్టణ ఇంచార్జ్ నాయకులు గడ్డం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జీ సి సి హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల విషయమై 2024 అక్టోబర్ 3 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమిషనర్, అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా రూ.3 దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను 20 24 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియల్స్ తో కలిపి చెల్లిస్తామని సివిల్ సప్లై అధికారులు హామీ ఇచ్చారని, కానీ నేటికి ఒప్పందం అమలు కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఒప్పందం జరిగి మూడు నెలలు కావస్తున్న నేటికీ పెరిగిన రేట్లకు సంబంధించిన జీవోను అధికారులు విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ఒప్పందాలు జరిగిన వెంటనే జీవో విడుదల చేసే వారని, కానీ ఒప్పందం జరిగి మూడు నెలల గడుస్తున్న జీవో విడుదల చేయకపోవడం సరైనది కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హమాలీల రేట్ల పెంపు జీవోను విడుదల చేసి 20 24 జనవరి నుండి ఏరియర్స్ కు బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఎస్.అజయ్ కుమార్,ఆర్.రాములు, సమ్మెలో జిసిసి హమాలీలు సుబ్రహ్మణ్యం, ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలకు కుర్చీలు వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల భద్రాచలంకు గురువారం సౌత్ ఆఫ్రికాలో ఉద్యోగం చేస్తున్న పసుమర్తి పవన్ కుమార్ ఎస్ టైపు కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల రమ పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుల వెంకటేశ్వరరావు, ప్రసాద్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సోలార్ మిషన్ అపహరణ

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు**

చంద్రుగొండ ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్ మిషన్ ను అపహరణకు గురైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అంబేద్కర్ కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నకరికంటి వెంకటేశ్వర్లు పాఠశాలలో విద్యార్థులకు కోతుల బెడద లేకుండా చేయాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో సుమారు రూ 20 వేలు ఖర్చు చేసి పాఠశాల



ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ తీగలను ఏర్పాటు చేశాడు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సోలార్ మిషన్ పాఠశాల గదిలో ఏర్పాటు చేసాడు. డిసెంబర్ 31వ తేదీన యధావిధిగా పాఠశాలను నిర్వహించి సాయంత్రం పాఠశాల విడిచిపెట్టి పాఠశాల గదులకు తాళాలు వేసి వెళ్లారు. ఒకటో తేదీన సెలవు కావడంతో పాఠశాలకు ఎవరు రాలేదు. తిరిగి గురువారం రెండో తేదీన పాఠశాలకు వచ్చి పాఠశాల గదులకు ఉన్న తాళాలు తీసి చూడగా సోలార్ మిషన్ అపహరణకు గురైనట్లు గుర్తించాడు. పాఠశాలకు వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి, తలుపులు పగలగొట్టలేదు, అయినా కూడా మిషన్ అపాహరణకు గురి కావడం పలు అనుమానాలకు తావిస్తోంది దీంతో వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు అనుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# పత్రికా రంగంలో 'వార్తా' కథనాలు ఒక సంచలనం...

- వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువ
- ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా.. వార్త ప్రతిక
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో... మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రికా రంగంలో వార్తా జాతీయ దినపత్రిక ఒక సంచలనం సృష్టిస్తోందని, నిరంతరం ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తోందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్తా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అధ్యక్షతన జరిగిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో తనకంటు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుందని



అన్నారు. నింతరం ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ఇటు అధికారులు, అటు ప్రజల మధ్య వారదిగా ఉన్న పక్రతికను ఆయన అభినందించారు. విలేఖరులు రేయిపగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని అన్నారు. వాస్తవిక కథనాలను ప్రచురిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అక్కడ వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి కథనాలుగా ప్రచురించడంతో ఆయా గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి చేరుతున్నాయన్నారు. సమాజంలో పత్రికా రంగానికి ఎంతో విలువ ఉందని అన్నారు. రానున్న రోజుల్లో వార్తా పత్రిక ప్రజలకు, అధికారులకు వారది, సారధిలాగా ఉండాలని, నిత్యం ప్రజా సమస్యలపై వార్తా కథనాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, విలేఖరులు శేఖర్, విజయభాస్కర్, శంకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మనం మారితేనే..సమాజం మారుతుంది

**- ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష**

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:

మనలో మార్పు వచ్చినప్పుడే మన కుటుంబంలో మార్పు వస్తుందని, తద్వారా సమాజం మారుతుందని ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు, 'స్టెప్' నిర్వాహకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. బుధవారం రాత్రి ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్-టీచర్స్-ఎడ్యుకేటర్స్-పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో జరిగిన గెట్ టుగెదర్ లో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నైతికతనీ, ఏకాగ్రతనీ, అలవర్చుకొని, జ్ఞానాన్ని సమపార్జించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సమాజంలో అనేక రుగ్మతలు చోటుచేసుకున్నా యన్నారు. దీనికి కారణం చేస్తున్న పని పట్ల ఏకాగ్రత



లేకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడమేనని ఆయన వెల్లడించారు. చెడు ఎంత స్పీడుగా వ్యాపిస్తుందో.. మంచి పని కూడా సమాజంలో అంతే స్పీడుగా వ్యాపిస్తుందని, దానికి మంచి విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన, ఉపాధ్యాయుల పైన, మేధావుల పైన ఉన్నదని ఆయన అన్నారు. స్టెప్ రెండు రాష్ట్రాల ప్రిన్సిపాల్. డాక్టర్ బి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో స్టెప్ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, సింగరేణి రిటైర్డ్ జి



యం ఎస్ వెంకటేశ్వరరావు, ఏజి ఎం గోనె శ్రీకాంత్, డీజీఎం చంద్రమోళి, ప్రముఖ యోగ గురువులు మల్లేష్ గురుజీ, ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, సుగుణ రావు, పిల్లలమర్రి వరప్రసాద్, మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, ముస్తఫా, ఎంఈఓ ఆనంద్, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ వెంకట్, మల్లెల రామనాదం, తుంపురి శివ, వై ఎన్ రావు, పర్వీన్, సుజాత, రాజమణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికుల నిరసన

కొత్తగూడెం టౌన్ - ప్రభాతవార్త:

తమకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణం గా వేతనాలు పెంచాలని డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. సుబ్బ రాజు కన్స్ట్రక్షన్స్ కంపెనీ రైల్వే వర్క్ ధన్బాద్ గ్రామపంచాయతీ రైల్వే ట్రాక్ పక్కన వర్క్ చేస్తున్నారు. ఈ కంపెనీలో పని చేస్తున్న డ్రైవర్లు గాని హెల్పర్లు గాని కనీస వేతనం ఇవ్వకుండా కంపెనీ చాలా ఇబ్బందుల గురిచేస్తుంది. వారి ఇష్టానుసారంగా పని చేస్తే చేయండి లేదంటే మానేయండి అన్న వైఖరిని అవలంబిస్తుందని, ఈ కంపెనీలో పని చేస్తున్న డ్రైవర్లు, హెల్పర్లకు వాళ్లకి కనీస వేతనం ఇవ్వకపోగా వారికి ఈపీఎఫ్ కాని సీఎం పీఎఫ్ గానీ ఇవ్వకపోగా ఈరోజు ఆ కంపెనీలో పనిచేస్తున్న హెల్పర్లని అందరిని తొలగించడం జరిగింది. దీనిపై తమకు న్యాయం చేయాలని, తమను ఆదుకోవాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## జీఎంను కలిసిన ఏఐటీయూసీ నేతలు

రుద్రంపూర్, జనవరి 2 - ప్రభాతవార్త:

నూతన సంవత్సర సందర్భంగా ఏరియా జి ఎం శాలెంరాజును సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులు మర్యాపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు కార్మిక సమస్యలను సానుకూల దృక్పథంతో చొరవ చూపి త్వరగా పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో బర్దన్ 9వ వర్ధంతి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:

దేశ సమైక్యత, సామాజిక న్యాయంకోసం తున తుదిశ్వాస వరకు పోరాడిన మరపురాని మహానేత ఏబి.బర్ధన్ అని, అయన ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ, ఏఐటియుసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి. బర్దన్ 9వ వర్ధంతిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్దన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి. బర్ధన్ కృషి ఫలితమేనన్నారు. శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించాడని, నాగ్‌పూర్‌లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాడని అన్నారు. రక్షణరంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ముందుకు నడిపాడన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, వామపక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక, రాజకీయ చర్చలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌జీవోస్

కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు నూతన సంవత్సర సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు ఆధ్వర్యంలో ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోస్ నాయకులు సోమయ్య, జానీ, విజయలక్ష్మి, ఉష డ్రైవర్ల సంఘ అధ్యక్షుడు వనమా శ్రీనివాసరావు, సంఘం తరఫున కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నీళ్లులేక... గొంతెండిపోతోంది...- తాగునీరు ఇప్పించండి సారూ...

**- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన గ్రామస్తులు**

**- పాండురంగాపురం పంచాయతీ ప్రజల గోడు**

*పాల్వంచ టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:*

సారూ... మేమంతా నీళ్లలేక ఇబ్బందులు పడుతున్నాం... తాగడానికి నీళ్ల లేకపోవడంతో మా గొంతెండిపోతోంది... ఇప్పుడే ఇలా ఉంటే... వేసవిలో మా పరిస్థితి ఏంటని... ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తాగునీరు ఇప్పించండి సారూ... అంటూ అధికారులను వేడుకంటున్నారు.





పాల్వంచ పట్టణ పరిధిలో ఉన్నా పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ గ్రామస్తులు గత రెండు నెలలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. అయినా కానీ ఎవరూ కనికరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. సారూ... మా పరిస్థితి ఏంటి... మా తాగునీటి కష్టాలు ఎందుకు తీర్చడం లేదంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఒకరోజు రెండు రోజులుగా కాదు.. ఏకంగా రెండు నెలలు తాగునీటి కోసం మేమంతా ఇబ్బందులు పడుతున్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదంటూ చెప్పుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా కానీ ఏ ఒక్కరూ సమస్య పరిష్కారం చేయలేదు. దీంతో విసుకు చెందిన ప్రజలు గ్రామ పరిధిలో ఉన్న ఒక్క బోరు దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక వైపు భగీరథ నీళ్ల గత వారం రోజులుగా రావడం లేదని, అలాగే పంచాయతీ నీళ్ల రాక రెండు నెలలు కావస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, వీధి లైట్లు వెలగడం లేదని, అలాగే గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వీరబాబుకు వినతి పత్రం అందించారు. స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, ఎంపీవో, ఎంపీడీవోలు ఎవరూ స్పందించలేదని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గార్ల శ్రీను, రాము, ఇట్టెబోయిన, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్, చల్లా లింగయ్య తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




*ములకలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త:*

వార్త జాతీయ దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. గురువారం అటవీశాఖ కార్యాలయంలో అటవీక్షేత్ర అధికారి ఎం రవికిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. నిజాలు నిర్భయంగా వార్తలు ప్రచురించే పత్రిక వార్త పత్రిక అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముందుగా వార్త కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, అడ్వకేట్ ఊకే రవి, బీట్ ఆఫీసర్‌లు సంపత్ కుమార్, పి అశ్విని, ఎస్ శివ కృష్ణ, వార్త రిపోర్టర్ మడివి రాంబాబు, ప్రజాజ్యోతి రిపోర్టర్ షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనం నేనికి శుభాకాంక్షలు తెలియజేసిన "పెండ్యాల"

*జూలూరుపాడు, జనవరి 2 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి శాలువలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్డింగ్ వర్కర్ రాంబాబుకు యూనియన్ ఆర్థిక సహాయం..




*జూలూరుపాడు, జనవరి 2 - ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన బిల్డింగ్ వర్కర్ ఢిల్లీ రాంబాబు బిల్డింగ్ వర్క్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేయి విరిగింది , రాంబాబు ఆర్థిక పరిస్థితి ఇంటి అవసరాల ను గుర్తించిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు స్పందించి గురువారం రాంబాబుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, చేయి పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుడిమెట్ల సీతయ్య, ఎస్కె కరీముల్లా, బలుగూరి నరసింహారావు, వేముల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్‌కి ఘన సన్మానం

*చుంచుపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ లీడర్ గా ఎన్నికైన చీకటి కార్తీక్ ను ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం కొత్తగూడెంలోని పొంగులేటి శీనన్న క్యాంప్ ఆఫీస్‌లో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ లీడర్‌గా ఎన్నికైన చీకటి కార్తీక్ ను ఐఎన్టియుసి నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తలెఇపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో వారి అడుగుజాడల్లో, వారు చేపట్టిన ప్రతి కార్యక్రమాలలో వారి వెన్నంటూ ఉండి తన వంతు సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ నాయకులు సైమన్, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎం.డి సత్తార్ పాష, మోహన్ రెడ్డి, కె.నటరాజ్, డి శంకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూరా శ్రీధర్, దారా రమేష్‌లు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజుకు కూర బాలకృష్ణ చాటబల్ సర్వీసెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ కూరా శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఇప్పటివరకు దరిదాపు 15 లక్షల మొక్కలు నాటిన కూర శ్రీధర్ ను అభినందించారు. ప్రతి ఒక్కరూ రెండేసి మొక్కలు నాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం గ్రీన్ జిల్లాగా మారాలని రాబోయే వేసవికాలంలో చల్లదనాన్ని ఇవ్వాలని అన్నారు.

## షిర్డీ సాయిబాబా దేవాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



*పాల్వంచ టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:*

పాత పాల్వంచ షిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆవిష్కరించారు.పాత పాల్వంచ లోని షిర్డీ సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించారు.గురువారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్వాల క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవాలయంలో కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, సభ్యులు చింతలచెర్వు జనార్ధన రెడ్డి, ముదిగొండ శ్రీనివాసరావు, లోగాని వెంకట సత్యనారాయణ, రొయ్యల రామకృష్ణ, రఘు, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, పాశం నాసరయ్య, కునా శ్రీకుమార్, అయినాల విజయకుమారి, సామ్రాజ్యం, గుడవెల్లి నరేందర్, వీర రాఘవమ్మ, టైలర్ ప్రభాకర్ రావు, అక్కినేని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# టీబి జబ్బు పై ప్రజల్లో అవగాహన అవసరం

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం మందులు

మధిర జనవరి 2 ప్రభాతవార్త

మానవ ఆరోగ్యాన్ని హరింపజేసే సైలెంట్ కిల్లర్ లాంటి టీబీ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర క్షయనివారణ సంస్థ సూచనల మేరకు వైద్య అధికారి డా. పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రజలకు టీబీ వ్యాధి పై సంపూర్ణంగా అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా టీబీ జబ్బు గురించి విస్తృతగా ప్రజల్లో అవగాహన పరచి టీబీ ని కంట్రోల్ చేయాలని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. టీబీ జబ్బు మానవుని శరీరంలో గోళ్ళు, వెంట్రుకలకు తప్ప ఏఅవయవానికైనా రావచ్చు అని మన ప్రాంతంలో ముఖ్య గా ఊపిరితిత్తులకు నిమ్ము



గా ఎక్కువ ఎక్స్ రే ద్వారా తెలుస్తుంది అని కొండయ్య తెలిపారు. దీని విషయం ఎక్కువ రెండు వారాలు మించి విపరీతంగా దగ్గు రావటం, కళ్ళె (స్పూటం )పడటం రాత్రి పూట లో జ్వరం రావటం, ఆకలి మందగించటం, ఎదురు బోర (చేస్టు )బక్కచిక్కటం, తెమడ తో పాటు రక్తం పడటం ఇలాంటి లక్షణాలు వుంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రభుత్వ వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాధి నివారణకు అత్యంత ఖరీదైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని, ఉగాది లక్షణాలు కనపడిన వారు తక్షణమే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని స్వస్థత పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలను చైతన్య పరిచి టీబీ వ్యాధిని అరికట్టుటలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొంటాము అని వాగ్దానం చేపించినారు. వారిలో పత్తేపురపు సంగయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు కోట వెంకట్, గ్రామ యూత్ సభ్యులు కె మాధవరావు, మహదేవపురం పల్లె దవఖాన సిబ్బంది ఎమ్ ఎల్ హెచ్ పీ ఐశ్వర్య, ఎఎన్ఎమ్ పి సత్య వాణి, విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, నాగమణి జిపి సెక్రటరీ సతీష్ ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్త కోట చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# గోనెసంచుల కొరతతో నిలిచిన ధాన్యం కొనుగోలు

.బోనకల్: ప్రభాతవార్త,

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్య కొలుగోలు కేంద్రంలో గత వారం రోజులుగా గోనెసంచులు కొరతతో ధాన్యం కొనుగోలు నిలిచిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోనెసంచులను సమకూర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆ సంఘం మండల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి మాట్లాడుతూ.. ఐకెపీ ధాన్యకొనుగోలు కేంద్రాల్లో సంచల కొరతతో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాత్రిళ్లు ధాన్యానికి



కాపాల కాయాల్సి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధాన్యం ఎక్కువ రోజులు ఎండకు ఎండడంతో తూకంలో నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమయంలో వర్షం పడి ధాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సకాలంలో గొనెసంచులు లేకపోవడంతో, ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందని అన్నారు. దీంతో రైతులకు సకాలంలో నగదు అందక ఆర్థిక ఇబ్బందులు తలెత్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గోనెసంచులను అందుబాటులో తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతు సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వె లుగులోకి తెచ్చేది పత్రికలే.... "వార్త "క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసిల్దార్..



చింతకాని జనవరి 2 ప్రభాతవార్త

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేది పత్రికలని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఎంపీడీవో రేబెల్లి రామయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో2025 వార్త దినపత్రిక ను వారు ఆవిష్కరించారు. పత్రికా రంగంలో వాస్తవికతతో విలువలతో కూడిన వార్తలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తున్న "వార్త "దినపత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, పాఠకులుగా నిలవాలని సూచించారు. ."..సమాజంలో వార్త దినపత్రిక " పోషిస్తున్న పాత్ర ఎంతో విలువైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు ఎండి అల్తాఫ్ , ఐకెపి ఎపిఎం తిరుమలరావు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, సిపిఎం సీనియర్ నాయకు లు మునుకుంట్ల సుబ్బారావు, నాగులవంచ చింతకాని సొసైటీ చైర్మన్లు నల్లమోతు శేషగిరి కొండపల్లి శేఖర్ రెడ్డి ఏపీవో కోటయ్య పాల్గొన్నారు

## స్త్రీ టీ స్టాల్ ను ప్రారంభించిన తహసిల్దార్



మధిర జనవరి 2 ప్రభాతవార్త

తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్ ను గురువారం తాసిల్దార్ రాళ్ళబండి రాంబాబు ప్రారంభించారు. మహిళ సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల మేరకు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా స్త్రీ టీ స్టాల్ ను అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు. మధిర నియోజకవర్గంలో ఇందిరా డైరీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే దిశగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్ ను ఏర్పాటుకు ప్రతిపాదనలకు గాను డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఐకెపి డి ఆర్ డి ఏ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించి ఆర్థిక చేయూతను పరోక్షంగా అందిస్తున్నారు. టీ స్టాల్ ప్రారంభ కార్యక్రమంలో సిఐ మధు, ఎస్సై సంధ్య,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రాంబాబు బీరవల్లి , కాంగ్రెస్ ముఖ్య నాయకులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ, కోట వెంకటకృష్ణ, కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



బోనకల్. ప్రభాతవార్త,

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మానిఫెస్టో లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావడానికి మాత్రమే కాదని వచ్చిన తర్వాత అమలు చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుందన్నారు. పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 4 వాయిదాల కరువు భత్యాలను విడుదల చేయాలని, తెలంగాణ రెండవ పిఆర్సీ నివేదిక తెప్పించి, మెరుగైన ఫిట్మెంట్తో జులై 2023 నుండి అమలు చేయాలని, కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి. ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేశపెట్టాలి. తరగతికి ఒక టీచర్ ఉండేలా చూడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ప్రాథమిక, ప్రాథమి కతః సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రంజాన్ జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, నెల్లూరి వీరబాబు, మండల నాయకులు సద్దా బాబు, ఉపాధ్యక్షుడు మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, జి. కమలాకర్, కే వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలకం



బోనకల్. ప్రభాతవార్త,

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలకమని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు, కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ లతో కలిసి వార్త పత్రిక క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ... నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి న బాధ్యత ప్రచార, ప్రసారమాధ్యమాలపై ఉందని, ప్రజాస్వామ్య దేశాల్లో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రచార, ప్రసార మాధ్యమాలపై ప్రజల్లోనూ ఎన్నో ఆశలు, అంచనాలు ఉంటాయన్నారు. చాలా విషయాలను తమకు అర్థమయ్యే రీతిలో పత్రికలు వివరిస్తాయనే ప్రజలు భావిస్తారని అందుకు అనుగుణంగా సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు పత్రికలు కీలక భూమిక పోషించాలని ఆయన సూచించారు. పత్రికలు లేని ప్రజాస్వామ్యాన్ని ఊహించలేమని, మనిషి జీవిత విధానాన్ని, ఆలోచన క్రమాన్ని సరైన మార్గంలో పెట్టగల శక్తి పత్రికలకు ఉందన్నారు. సమాజానికి దిశా నిర్దేశం చేయడంలో పత్రికలు అద్వితీయమన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్తా రిపోర్టర్ తమ్మారావు వెంకటేశ్వర్లు,ఆర్ఐ గోగులోత్ లక్ష్మణ్, సర్వేయర్ కృష్ణమూర్తి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం అభివృద్ధి పనులు 5వ తేదీలోపు పూర్తి కావాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ కళాఖండాలు అందుబాటులో ఉన్నవి వరుస క్రమంలో అమర్చి వేరే ఏమైనా ఉంటే తెప్పించుకొని వాటిని కూడా సక్రమంగా అమర్చాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును గిరిజన మ్యూజియం అభివృద్ధి కమిటీ సభ్యులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున మ్యూజియం అభివృద్ధి కొరకు జరుగుతున్న పనులు ఐదవ తేదీ నాటికి పూర్తి కావాలని, మ్యూజియం చుట్టు కట్టే ఫెన్సింగ్ మట్టికలర్లో ఉండాలని, సెల్ఫీ పాయింట్ పర్యాటకులకు ఆకర్షణగా ఉండేలా డిజైనింగ్ చేయాలని, పిల్లలు ఆటవిడుపుగా నిర్మాణం చేపడుతున్న క్రీడాస్థలం క్రీడా పరికరాలు వస్తున్నందున వెంటనే పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పర్యాటకులు కూర్చునే విధంగా వెదురుతో తయారు చేసిన కుర్చీలు సోఫాలు అమర్చాలని సెల్ఫీ పాయింట్ మాత్రం మంచి డిజైనింగ్ చేసి ఉండాలని, మ్యూజియం దగ్గర నుండి పర్యాటకులు ప్రవేశించే స్వాగత ద్వారం వరకు విద్యుత్ దీప కాంతులతో చూపరులకు కనువిందు కలిగేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సి ఎం ఓ రమణయ్య, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, డి ఈ హరీష్ ష్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పీవో రాహుల్‌కు ముక్కోటి ఉత్సవాలకు ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి తరపున డిఈ రవీందర్ గురువారం ఐటీడీఏ కార్యాలయంలోని పీవో ఛాంబర్ లో ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రధానార్చకులు (ఇంచార్జ్) కోటి రామస్వరూప్ ఐటీడీఏ పీవోకు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఐటీడీఏ పీవో భద్రాచలం ఆలయ డిఈను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని అన్నారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు

## భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



చైనా మాంజా వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని, భద్రాచలం డివిజన్ పరిధిలో ఎవరైన విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరించారు. భద్రాచలం డివిజన్ పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైనా మాంజా కారణంగా పక్షులు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని, ప్రాణాలు సైతం పోయే అవకాశం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. చైనా మాంజా ను గాజు పిండి, ప్రమాదకరమైన రసాయనాలతో తయారు చేస్తారని, ఈ మాంజా అత్యంత ప్రమాదకరమైనది కాబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైనా మాంజాను నిషేధించిందని తెలియజేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం డివిజన్ పరిధిలో ఎవరైనా చైనా మాంజా అమ్మితే వారి పై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలుకి పంపించి, జరిమానా కూడా విధిస్తామని జరుగుతుందని ఆయన తెలిపారు.

# డా.సోమయ్యకు ఆల్‌పెన్షనర్స్ డైరీ,క్యాలెండర్ అందజేత

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమయ్యకు గురువారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి 2025 సంవత్సరపు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీని, క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్, ఉపాధ్యక్షులు సుబ్బయ్యచౌదరి, ఎస్.రాజబాబు, జిల్లా కౌన్సిలర్ అక్కయ్య, చుక్కా రాంబాబు, ఐవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త,జనవరి 02.*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణలత.

# ప్రపంచ సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి కీలక అంశం

## జికేఎఫ్ సంస్థ అధినేత ఎస్కేయం పాషా

## వారాంతపు వ్యవసాయంలో జికేఎఫ్ బృందం

*బూర్గంపహాడ్, జనవరి 2,ప్రభాతవార్త:*



ప్రపంచ సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి కీలకంశంగా మారిందని జికేఎఫ్ సంస్థ అధినేత ఎస్కేయం పాష అన్నారు. వారాంతపు వ్యవసాయ పర్యటనలో భాగంగా సోంపల్లి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం లో గురువారం సంస్థ బృందంతో కలిసి ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయం ప్రకృతితో అనుసంధానం లేదని. దీనిని అధిగమించడానికి వారాంతపు వ్యవసాయ పర్యటనలతో అవగాహన పెంచుకోవచ్చని పేర్కొన్నారు. వాతావరణం, పర్యావర్ణ గురించి నేర్చుకోవడానికి సహాయపడుతుంది అని తెలిపారు. ప్రతి వ్యక్తికి శారీరక మానసిక ఉల్లాసానికి వ్యవసాయం ఎంతో దోహదపడుతుందని వివరించారు. వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి వీకెండ్ అగ్రికల్చర్ అనేది ఎంతో ఉపయోగపడుతుందని తెలియచేశారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో జికేఎఫ్ అధినేత టీం సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు.

# 4న ఖమ్మంలో కళాకారుల ఎంపిక

*బూర్గంపహాడ్ ,జనవరి 3, ప్రభాతవార్త:*

ప్రముఖ సినీగేయ రచయిత, వాగ్గేయకారుడు ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ రచించిన "నూరేళ్ల నా ఊరు"గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయని,గాయకుల చేత పాడించాలనే సంకల్పం తో కళాకారుల ఎంపిక ఫిబ్రవరి 4వ తేదిన, శనివారం ఉదయం 9:00 గంటల నుండి ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్ర ముఖ కళాకారుడు తోకల రవి ప్రసాద్ తెలి పారు. అనంతరం పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్య క్రమం పాట ప్రదర్శన ఉంటుందని, రెండు తెలు గు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలి కి తీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నూరేండ్ల ఊరు ఎట్లుం డెను, ఆనాటి ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో,సమాజం ప్రస్తుతం ఎంత మార్పు జరిగిందో, మనుషుల్లో వచ్చినటువంటి మార్పుని మానసిక పరిస్థితులను గురించి విపులంగా విశదీకరించి కవితాత్మకంగా రాసిన సుదీర్ఘ గేయ కావ్యం పాడడం కోసం కళాకారుల ను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారులు భాగస్వామ్యం అవ్వడం అనేది మనకు దక్కిన వరంగా భావిస్తూ మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ల్లోని కళాకారులు ఎవరైనా సరే తమకు నచ్చిన పాటను పాడి వరంగల్ శ్రీనన్నను మెప్పించి ఈ 243 చరణాల పాటలో భాగస్వామ్యం అవ్వడా నికి అవకాశం పొందాలని ఆయన పేర్కొన్నారు. పాడే పాటలకు న్యాయ నిర్ణేత గా "నూరేళ్ళ నా ఊరు" గేయకావ్య రచయిత వరంగల్ శ్రీను, ప్రజా గాయకుడు సిద్దెల హుస్సేన్ పాల్గొంటారని ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన అన్నారు.

# నీట్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థికి పీవో ప్రశంస, ఆర్థిక సహాయం


*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో చదివి నీట్ ఎంట్రెన్స్ పరీక్షలో స్టేట్ లో అత్యుత్తమ ర్యాంక్ సాధించి బిటెక్ మెకానిక్ లో సీటు సంపాదించిన మాలోత్ సిద్ధి వినాయక్ తోటి విద్యార్థులకు స్ఫూర్తినింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మాలోతు సిద్ధి వినాయక్ నీట్ పరీక్ష రాసి అత్యుత్తమ ర్యాంకు సాధించి,ఎస్టి కోటలో బీటెక్ మెకానిక్ గుజరాత్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మెకానిక్ లో సీటు సంపాదించాడని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గురువారం తన చాంబర్లో రెండవ సంవత్సరం బీటెక్ మెకానిక్ కోర్స్ చదవడానికి ప్రోత్సాహకంగా ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి రూ.50 వేల చెక్కును అతని తండ్రికి అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం తల్లిదండ్రులకు అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని విద్యార్థికి తెలియజేయాలని ఆయన తండ్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బాలుడు తండ్రి కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో నూతన సంవత్సరం తొలి గురువారాన్ని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత, శ్రీ భద్రాచలం షిర్డీ సాయి బాబా సేవ సమితి ఆలయ మాజీ అధ్యక్షులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం ఆయన కుమారులు మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్ బాబు అన్నదానం జరిపారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అష్టోత్తర నామార్చనలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానంలో వెయ్యిమంది భక్తులు స్వాములు పాల్గొన్నారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని 120 మంది వృద్ధులకు కూడా భోజనాన్ని సూర్యం పేరున అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి**

**జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

*ఖమ్మం, జనవరి 2, ప్రభాత వార్త :*



నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కాగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## 4న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

*ఖమ్మం, జనవరి 2, ప్రభాత వార్త :*

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అయిన క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ కంపెనీలో ట్రైనీ కేంద్ర మేనేజర్ గా ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 4న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 17 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 28 సంవత్సరాల వయస్సు గల పురుషులు, 18 నుండి 35 సంవత్సరాల మహిళ అభ్యర్థులు అర్హులని, ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐ.టి.ఐ. ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- త్రీటౌన్ పరిధిలో మాంజ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు
- రూ.9100 విలువ చేసే మాంజ దారాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

*కొత్తగూడెం క్రైం, జనవరి 2 - ప్రభాతవార్త:*




ప్రభుత్వం నిషేదించిన మాంజా దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో నిషేదిత చైనా మాంజల అమ్ముతున్నారనే సమాచారం మేరకు త్రీటౌన్ సీఐ కే.శివప్రసాద్, ఎస్సైలు బి.పురుషోత్తం, జి.మస్తాన్‌లు వారి సిబ్బందితో కలిసి చిన్న బజార్, పెద్దబజార్ ఏరియాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పెద్దబజార్‌లోని పవన్ టాయ్స్ షాపులో మాంజ చారక్ 30 బండిల్స్, త్రెడ్ రోల్ 10 ప్యాకెట్లు, పవన్ జనరల్ మర్చంట్స్‌లో మాంజ 14 బండిల్స్‌ను, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి తగు చర్యల నిమిత్తం కే. పవన్, బ్రిజ్ కిషోర్ సాహులపై కేసు నమోదు చేశామన్నారు. చైనా మాంజ వాడకమనేది ప్రజల ప్రాణాలకు, వాహన దారులకు, పక్షి జాతికి ప్రమాదకరమని, ప్రభుత్వం వారిచే నిషేదింపబడిన చైనా మాంజాల అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసులో నిషేదిత చైనా మాంజా విలువ రూ.9100 ఉంటుందని చెప్పారు.

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్‌ను కలిసి కొత్వాల

*పాల్వంచ టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:*

నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాత్రి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కొత్వాల తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులువెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వాసు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్‌కు మొదటి ప్రాధానం ఇవ్వాలి

- పని గంటలను మెరుగుపరచుకోవాలి
- సింగరేణి సీఎండీ బలరాం

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*



సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని, మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికి ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఏ సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ సదస్సును జయప్రదం చేయండి

**టీజెఎస్ మండల అధ్యక్షుడు**

*అశ్వాపురం, జనవరి 02, ప్రభాత వార్త.*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలోని అంబేద్కర్ భవన్ లో నేడు జరిగే తెలంగాణ జన సమితి పార్టీ సదస్సును జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు, పార్టీ చీఫ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, జిల్లాలో ఉన్న ముఖ్య సమస్యలు, పెండింగ్ పనులు అయన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల్లో 70శాతం స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని, . సితరామ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేయడం, తుమ్మల చెరువును మధ్యతరహా ప్రాజెక్టుగా ప్రకటించేందుకు ప్రొఫెసర్ ద్వారా ప్రభుత్వానికి నివేదన ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

## ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్‌నైపుణ్యం మెరుగుపరచాలి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలతో పాటు కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ పిఎమ్ఆర్‌సి భవనంలోని సమావేశ మందిరంలో ఏటీడీవోలు పిజిహెచ్ఎంలు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ల ఒకరోజు శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భవిష్యత్తులో ప్రతి పాఠశాలల్లో ఆన్లైన్ చదువులు ఇంటర్నెట్ ద్వారా బోధించే అవకాశం ఉన్నందున ప్రైమరీ స్కూల్ పిల్లల నుండి కాక మూడో తరగతి నుండి తప్పనిసరిగా పూర్తిస్థాయిలో కంప్యూటర్ నాలెడ్జి సబ్జెక్టులకు సంబంధించిన ప్రతి అంశం తెలిసేలా నేర్పించాలని, ప్రతిరోజు చదువుతోపాటు కంప్యూటర్ శిక్షణ అనేది పిల్లలకు తెలియజేయాలని, బోధించే సబ్జెక్ట్ లతో పాటు ఒక గంట కంప్యూటర్‌కు సంబంధించిన క్లాసులు ప్రతి పిల్లవాడికి నేర్పించాలని, ప్రధానోపాధ్యాయులు సబ్జెక్ట్ టీచర్లు తప్పనిసరిగా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ప్రతి పాఠశాలకు 15 రోజులలో కంప్యూటర్లు సరఫరా చేస్తామని అన్నారు. నేను ఏదైనా పాఠశాలకు పర్యవేక్షణకు వచ్చినప్పుడు తప్పనిసరిగా పిల్లలు కంప్యూటర్ గురించి అడిగినప్పుడు వారు కంప్యూటర్ లోని ప్రతి అంశం తెలియజేసే విధంగా వారిని నిష్ణాతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మీ, ఏసీఎంఓ రమణయ్య, రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, జహీరుద్దీన్, సత్యవతి, ఏవో నారాయణరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.




# పినపాక ఏజెన్సీలో గ్రేస్ సేవలు ఆదర్శనీయం

**-అన్ని విధాలుగా అండగా ఉంటా**

**- మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ స్కూలు విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*

పినపాక ఏజెన్సీ గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు ఆదర్శనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రగ్గులు, హైజనీ



గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేద పిల్లలకు గ్రేస్‌సొసైటీ అండగా ఉంటూ ఉచితవిద్యను అందజేస్తుందన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను చదివిస్తూ నిరుపేద కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు స్వచ్ఛందసంస్థల సేవలను సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీకి అన్నివిధాలుగా అండగా ఉంటానని ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంఈవో స్వర్ణజ్యోతి, గ్రేస్‌సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఎంఎల్ ప్రసాద్,మణుగూరు బ్రాంచి ఇన్‌చార్జి కె.పుల్లారావు, ఐటీఐ, హాస్టల్ ఇంన్‌చార్జిలు హరీష్, సామ్యూల్,జడ్పీ హైస్కూలు హెచ్ఎం నాగశ్రీ, కె.హరీష్, జె.సామ్యేలు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ లోకల్ కాంట్రాక్టర్స్‌యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం


*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*



మణుగూరు మండల చిక్కుడుగుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) లోకల్ కాంట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ ఆఫీసును గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. యూనియన్ అధ్యక్షులు కేవీ.సుబ్బారెడ్డి, సెక్రెటరీ బి.రమేష్, మణుగూరు, పినపాక మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో ప్రభుత్వ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మదేవ్, మణుగూరు మున్సిపల్ కమీషనర్ బి.యాదగిరి, మణుగూరు, అశ్వాపురం ఎంఈవోలు స్వర్ణజ్యోతి, వీరస్వామి,మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు హెచ్ఎం నాగశ్రీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణ,పినపాక తహసీల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో రామకృష్ణ, భూర్గంపాడు ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, గుండాల సీఐ రవీందర్,కరకగూడెం ఎస్సై రాజేందర్, మణుగూరు ఐసీడీఎస్ సీడీపీవో జయలక్ష్మిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంను కలిసిన భూనిర్వాసితులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామసుందర్‌ను సింగరేణి భూనిర్వాసితులు గురువారం కలిశారు. సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు ఉపాధి కల్పించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్‌పెక్టర్ రాయనర్సు, సుభద్ర, రామఅవతార్, విద్యాసాగర్, వెంకట్రావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టీజీఎఫ్‌డీసీ చైర్మన్‌ను కలిసిన పీర్నాకి నవీన్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*



తెలంగాణ రాష్ట్ర అడవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యను గురువారం భద్రాచలం క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొర్సా ఆనంద్, ఎండీ రహీంపాషా, తమ్మిశెట్టి సాంబశివరావు, పల్లం నాగేశ్వరరావు, సాదిని సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.శ్రీనివాస్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :*



మణుగూరు టీజీ టీడబ్ల్యూఆర్‌డీసీ(బి) నందు కంప్యూటర్ సైన్స్ విభాగం లెక్చరర్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాస్ భారత యూనివర్సిటీ చైన్నై నుంచి పీహెచ్‌డీ డిగ్రీ పొందిన సందర్భంగా గురువారం కళాశాల ఆవరణంలో అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై, జీసీసీ హమాలీల సమ్మె

*అశ్వాపురం టౌన్ ప్రభాతవార్త జనవరి 02:*




సివిల్ సప్లై,జీసీసీ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతికి సంబంధించిన నూతన రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిశీలించాలని సివిల్ సప్లయీస్, జీసీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిసిసి గోదాం వద్ద గురువారం హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత రేట్ల ఒప్పందం ముగిసినందున 202425 సంవత్సరాలకు సంబంధించిన నూతన రేట్లను పెంచాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక దఫాలుగా విన్నవించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారం కోసం 10 నెలల తర్వాత 3102024న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను రూ.26 నుంచి రూ.29 లకు పెంచేందుకు అంగీకారం కుదిరిందని కానీ వాటిని నేటికీ అమలుపరచలేదని అన్నారు. చిరునాగుల ఐలయ్య, లింగయ్య ఉప్పలయ్య, కారం శ్రీను, లింగారెడ్డి, కనతాల అశోక్, మహేష్, కాటిబోయిన శ్రీను, లింగయ్య, పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*అశ్వాపురం టౌన్ ప్రభాతవార్త జనవరి 02.*



తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య జన్మదినము మరియు నూతన సంవత్సరం సందర్భంగా భద్రాచలంలోని వారి స్వగృహంనందు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాంజా దారాలు అమ్మిన, వాడినా కఠిన చర్యలు

**సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్.**

*పినపాక ప్రభాతవార్త, జనవరి 2.*

పతంగులను ఎగరేసే ఉత్సాహంలో చైనా మాంజా అమ్మిన, వాడినా వారిపై చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతూ ప్రమాదకర చైనా మాంజా దారం అమ్మితే గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్షపడే అవకాశం ఉందన్నారు. ఈ దారాలు పక్షుల ప్రాణాలకే కాకుండా రోడ్డుకు అడ్డంగా వేలాడుతూ వాహనదారుల గొంతుకు చుట్టుకొని శరీరా భాగాలు తెగి వాహనదారుల ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉందని పౌరులు ఎవరైనా సరే పై నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మాంజా దారాలు అమ్మితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు సైతం నిర్వహిస్తామని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*అశ్వాపురం, జనవరి 02, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన సంవత్సర కాలెండర్ ను గురువారం మణుగూరు లోని క్యాంప్ కార్యాలయంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, భవన నిర్మాణ సంఘం నాయకులు సర్వ కృష్ణ, పసుల ప్రభాకర్, శ్రీను దేవేంద్రం, సతీష్, అంజిరెడ్డి గంగరాజు పాల్గొన్నారు.

## అజ్గర్ స్తూపావిష్కరణ, సంతాప సభను జయప్రదం చేయండి



*గుండాల, ప్రభాతవార్త:*

సిపిఐ(ఎంఎల్) గుండాల మండల కమిటీ నాయకులు, ఎస్కే అజ్గర్ అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఆయన జ్ఞాపకార్థం గుండాల మండల కేంద్రంలో అజ్గర్ స్తూపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్‌రావు, జిల్లా నాయకులు కోమరం సీతారాములు, మండల కార్యదర్శి ఆరెం సరేష్‌లు తెలిపారు. ఈ నెల 9వ తేదీన స్తూపకావిష్కరణతోపాటుగా సంతాప సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992లో పార్టీలో చేరి నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా అజ్గర్ ఎదిగారని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చేసిన కృషి ప్రజలు విస్మరించరని స్పష్టం చేశారు. పార్టీక చీలికను సైతం తీవ్రంగా వ్యతిరేకించడని తెలిపారు. అజ్గర్ సంతాప సభకు భారీగా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్శక రవి, యసరపు వెంకన్న,ఈసం కృష్ణన్న, పెండకట్ల పెంటన్న, మానాల ఉపేందర్, బానోతు ఎత్తన్న, కల్తీ నరసింహారావు, గొగ్గల శ్రీను, వజ్జ ఎర్రయ్య, పూనెం నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు సాంబయ్య మృతి



*తల్లాడ, జనవరి 02, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడకు చెందిన సిపిఎం సానుభూతిపరుడు కొండా సాంబయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య తదితరులు సాంబయ్య పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సాంబయ్య మరణం పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్‌రావు, ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల కోటమ్మ, తాళ్ళూరి రాములు, తిరువూరు పార్టీ సభ్యులు షేక్ జానిమియా, పులి అనంతమ్మ, ముచ్చింతల పుల్లారావు తదితరులు నివాళులర్పించారు.

## తల్లాడలో కేక్ కట్ చేసిన ఎంపిడిఓ



*తల్లాడ, జనవరి 02, ప్రభాతవార్త*

నూతన సంవత్సరంను పురస్కరించుకుని తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి కేక్ కట్ చేసి, సిబ్బందికి తినిపించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖశాంతులతో ఉండాలని, కార్యాలయంకు వచ్చే బాధితులతో ఉద్యోగులు మర్యాదగా నడుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎంపిఓ కొండపల్లి శ్రీదేవికి, సూపరెండెంట్ వాణిశ్రీ, పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, ఏపిఓ కోటయ్యలకు కేక్ తినిపించగా సిబ్బంది కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ నజీర్, పంచాయితీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## చైనా మాంజాతో పతంగులు ఎగరవేయవద్దు: డీఎస్పీ చంద్రబాను

### -దుఖాణాలను విస్తృతంగా తనిఖీ చేసిన పోలీసులు

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



సంక్రాంతి పండగను పురస్కరించుకుని పిల్లలు మొదలు పెద్దలందరూ సరదాగా ఎగరవేసే పతంగుల విషయంలో జాగ్రత్తలను పాటించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను హెచ్చరించారు. ఈ మేరకు గురువారం జిల్లా ఎస్పీ రోషిత్‌రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుఖాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా(టాంగూస్)ను వినియోగించకూడదని తెలిపారు. చైనా మాంజాను వినియోగించి పతంగులు ఎగరవేసే సమయంలో చేతులకు, మెడకు చిక్కుకుంటే ప్రాణహాని ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబందించి అనేక ఘటనలు చోటుచేసుకున్నాయని చిన్నపిల్లలు పతంగులు వెగరవేసే సమయంలో దారాన్ని ఎక్కడ పడితే అక్కడ వదిలివేయడం వల్ల వాటిని చూసుకోకుండా వాహనాలపై, నడిచి వెల్లే సమయంలో చుట్టుకోవడం వల్ల శరీరానికి చిక్కుకుని తెగిపడుతాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఎవరైనా చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇదిలా ఉంటే పట్టణంలో నిర్వహించిన తనిఖీలలో ఎక్కడా కూడా చైనా మాంజా కానరాలేదని స్పష్టం చేశారు. కేవలం విక్రయించే వారే కాదు కొనుగోలు చేసినవారిపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను పలువురు నాయకులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలతను తెలియజేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఇల్లెందు ఎంపీడీవో ధన్‌సింగ్, కార్యాలయం సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేయడంతో పాటుగా పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇల్లెందు ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు మడుగు సాంబమూర్తి పుట్టినరోజును పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్‌ను సాంబమూర్తితో కట్‌చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అదే బీసీ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ యూత్ నాయకుడు ఆవునూరి గణేశ్ తన సహచరులతో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఇల్లెందుతో పాటు నియోజకవర్గంలోని పలుమండలాల నుంచి నాయకులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## కేలండర్ల ఆవిష్కరణ

*తల్లాడ, జనవరి 02, ప్రభాతవార్త*

తల్లాడలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ సంఘాలు వేర్వేరుగా ఎంఈఓ చేత కేలండర్‌లు, డైరీలు ఆవిష్కరింపజేశారు. ఓ సంఘం అన్నారుగూడెంలో, మరొక సంఘం తల్లాడలో కార్యక్రమం నిర్వహించారు. ఓ సంఘం బల ప్రదర్శన నిర్వహించగా మరో సంఘం నామమాత్రంగా కార్యక్రమం నిర్వహించగా, ఏ సంఘంలో లేని ఉపాధ్యాయులు మాత్రం కొంత మంది ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరుతో ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నందుకు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. నెలకు లక్షకు పైగా వేతనం తీసుకుంటూ ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొనగా బాధ్యతగల సంఘాలు కళ్ళు మూసుకుని పిల్లి పాలు త్రాగిన చందాన నటిస్తున్నారని వాపోతున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మైనర్ బాలికపై అత్యాచారం...పోక్సో కేసు నమోదు

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ఓ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి పై ఫోక్సో కేసు బుధవారం రాత్రి నమోదు అయ్యింది.. బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..... టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ పంచాయతీ చెందిన మాలోత్ శివకుమార్ మిట్టపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా ఇంట్లోకి వెళ్లి అత్యాచారానికి పాల్పడడంతో బాలిక గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. తల్లిదండ్రులకు బాలిక విషయం చెప్పడంతో బోడు పోలీస్ స్టేషన్లో నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## చైనా మాంజ విక్రయిస్తే కఠిన చర్యలు : సిఐ

*టేకులపల్లి ప్రభాతవార్త:*

రానున్న సంక్రాతి పండుగ దృష్ట్యా టేకులపల్లి మండలం లో ఎవరూ కూడా చైనా మాంజా ని వాడిన, అమ్మిన చర్యలు తప్పవని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్ లు గురువారము తెలిపారు. నిషేధం ఉన్న చైనా మాంజా వలన పతంగులు ఎగురవేసే సమయంలో మనిషి యొక్క మెడకు, చేతులకు ఇంకా ఎక్కడైనా శరీర భాగాలు తగిలినచో ప్రాణ హాని కలిగే అవకాశం ఉందని, కావున టేకులపల్లి మండలంలో పతంగి దుకాణం, షాపులలో గాని ఎక్కడైనా గాని ,ఈ చైనా మాంజాన్ని అమ్మ వద్దని, దుకాణ దారులను హెచ్చరించారు. కొనుగోలు చేయడం గాని, అమ్మడం గాని చేయకూడదని, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహాత్మా గాంధీ పాఠశాలలో వైద్య శిబిరం...



*టేకులపల్లి, ప్రభాతవార్త:*

టేకులపల్లిలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారి. కందుల దినేష్ వైద్య శిబిరం నిర్వహించినట్లు గురువారం తెలిపారు. అవసరమైన పిల్లలకు చికిత్స అందించడం జరిగిందన్నారు . పిల్లలకు చలికాలంలో వచ్చే వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులను పరిశుభ్రంగా కడుక్కునే విధానం పై అవగాహన కల్పించామన్నారు . పిల్లలు హాస్టల్లో ఇచ్చే స్నాక్స్ ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసిన, ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్ , జంగ్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా ,సిబ్బంది రేష్మ, సులోచన, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో టిప్పర్ దగ్ధం...

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 2 - ప్రభాతవార్త:*

మండలంలోని హేమచంద్రపురం నుండి కారుకొండ మీదుగా ఇల్లందు వెళ్లే రహదారిపై గురువారం ఓ టిప్పర్ షార్ట్ సర్క్యూట్ కి గురై దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. జూలూరుపాడు నుండి పాల్వంచ వెళ్తున్న టీఎస్ 28 టీ 819 టిప్పర్‌లోని ఇంజన్లో సాంకేతిక సమస్య నెలకొనడంతో షార్ట్ సర్క్యూట్ కి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఎవరికి ఏమి కాలేదు..

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) :**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించినట్లు మండల ప్రధాన కార్యదర్శి జె భద్రునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి ఎంఈవో ఆర్ వీరస్వామి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి మల్లయ్య, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు యాకయ్య, భద్రు, నాయకులు రామకోటి, నరసింహారావు, భాస్కర్, వీరన్న, శివరాం, దేవ్సింగ్, లక్ష్మీనారాయణ, స్వరూప, ఉపేందర్, విజయలక్ష్మి, మదనాచారి, సలీమా, రమణ, భాగ్యలక్ష్మి, భిక్షం, సాయికుమార్, నవీన్, నరేష్, చిట్టి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకు ఘన సన్మానం



**కొత్తగూడెం టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, జిల్లా, బ్లాక్, టౌన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రచార మొబైల్ వాహనంతో ఎయిడ్స్‌పై అవగాహన : డీఎంహెచ్‌వో



**కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:**
ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించేందుకు ప్రచార మొబైల్ వాహనాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ బాస్కర్‌నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లింక్ వర్కర్స్ ద్వారా, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఈ కార్యక్రమము జిల్లాలో హైరిస్క్‌ఏరియాలలో 10 రోజుల పాటు నిర్వహించబడునని తెలిపారు. ప్రతి గర్భిని స్త్రీ హెచ్ఐవీ ఎయిడ్స్ పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ పరీక్షా ప్రభుత్వ ఆసుపత్రులలోని ఐటీసీ, పీపీటీ సీటీలో ఉచితంగా చేస్తారని పేర్కొన్నారు. హెచ్ఐవీ సోకిన ప్రతి తల్లి ఏఆర్‌టీ మందులు వెంటనే తీసుకోవాలి. ఎయిడ్స్ వ్యాది లక్షణాలు వివరించారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం సిబ్బంది సాయం

**కొత్తగూడెం టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:**
జిల్లాలోని ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన



విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న జోగరాజు గత నెలలో ఆనందపురం వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నాడు. వెంటనే స్పందించిన బొమ్మపల్లి ఏఈ వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ముందుకొచ్చారు. అదే విధంగా తన మిత్రులు, బందువుల, విద్యుత్‌శాఖ సిబ్బంది వద్ద డబ్బుల సేకరణ చేసి రూ. 25 వేలు నగదును ఫ్రెండిపోలు రామయ్య సేవా సంస్థ ద్వారా సేకరణ చేసిన డబ్బులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన





**దమ్మపేట, జనవరి 02, ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో మండలంలోని కొమ్ముగూడెంలో హలోశుభోదయం కార్యక్రమం నిర్వహించి పలువురితో ఆప్యాయంగా మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. వడ్లగూడెం శివారు సాయన్నరావుపాలెంలో అనారోగ్యంతో మరణించిన నందమూరి పాపాయమ్మ భౌతికకాయాన్ని జారె సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జారె ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రం దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జారె సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో మహమ్మద్ అబ్దుల్ కబీర్ సంస్మరణ సభలో పాల్గొని చిత్రపటానిక నివాళి అర్పించారు. మల్కారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల సుదర్శన్ అనారోగ్యంతో మరణించగా సుదర్శన్ భౌతిక కాయాన్ని సందర్శించి మృతదేహంపై పార్టీ కండువా ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త" క్యాలెండర్ ఆవిష్కరించిన చైర్మన్

**సత్తుపల్లి జనవరి 3 ప్రభాత వార్త**



జాతీయ తెలుగు దినపత్రిక వార్త 2025 నూతన క్యాలెండర్ను సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కె మహేష్ గురువారం ఆవిష్కరించారు. సత్తుపల్లి లోని ఆయన స్వగృహంలో క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ వార్త దినపత్రిక కు సమాజం లో ప్రత్యేకత ఉందని అన్నారు. పత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పూర్వ వైభవంపత్రికాకు రావాలని చైర్మన్ మహేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వార్త స్టాఫ్ రిపోర్టర్ చక్ర పు త్రీమూర్తులు సత్తుపల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే అధ్యక్షుడు బి.వి.రామారావు లో ఉన్నారు.

## ఎస్పీని కలిసిన ఆంతోటి

**కొత్తగూడెం టౌన్, జనవరి 2 - ప్రభాతవార్త:**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కలవల చంద్రశేఖర్, లైజన్ ఆఫీసర్ సకినాల సమ్మయ్య, సుమన్, వంగపండ్ల తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీఎంహెచ్‌వో

**కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, డీఐవో ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## కావడిగుండ్లకు సబ్‌స్టేషన్ రూ.3.7 కోట్ల మంజూరుకు ఉత్తర్వులు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
మండలంలోని అత్యంత మారుముల గిరిజన గ్రామమైన కావడిగుండ్లకు 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరు చేస్తూ టిజిఎన్‌పిడిసిఎల్ వరంగల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకోసం రూ.3కోట్ల70లక్షల21 వేలను కేటాయించారు. ఈ పరిసరాల విద్యుత్ వినియోగదారులంతా చాలాకాలంగా సరఫరా సరిగా లేకపోవడం, అదనపు లోడ్ వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దరిమిలా ఇక్కడ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని చాలాకాలంగా డిమాండ్ ఉన్న క్రమంలో ఈ సదవకాశం స్థానికులకు ఇన్నాళ్ళకు దక్కింది.

## ఈనెల 7న వినియోగదారుల సదస్సు

ఈనెల 7వతేదీన మండలంలోని వినాయకపురం గ్రామంలో విద్యుత్‌వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజీఆర్‌ఎఫ్) ఏర్పాటు చేశారు. విద్యుత్ మీటర్ల సక్రమ పనితీరు, బిల్లుల్లో ఏదేని సమస్యలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, క్యాటగిరి మార్పిడి అంశాలు, కొత్తసర్వీస్‌ల విడుదల్లో జాప్యం, యజమాని పేరు మార్పిడి, లోడ్ వివాదాలు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, సప్లయ్‌లో అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు, పోల్స్‌లేదా లైన్లలో వివాదాలు, క్యాటగిరి మార్పిడి, నాన్‌ఫ్రీనుంచి ఫ్రీలోకి కన్వర్ట్ చేయడం వంటి సమస్త సమస్యలపై ప్రజలంతా సదస్సుకు హాజరై తమ సమస్యల పరిష్కారాన్ని పొందవచ్చని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు ప్రకటించారు.

## వినాయకపురంలో టిడిపి కార్యకర్త మృతి అంతిమ సంస్కారాలకు రూ.10వేలు అందజేత



**అశ్వారావుపేట రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వాకలపూడి సూర్యారావు గురువారం మరణించారు. సూర్యారావు భౌతిక కాయాన్ని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామి దొర సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి సూర్యారావు ఇటీవల టిడిపి సభ్యత్వ నమోదు తీసుకున్న నేపథ్యంలో పార్టీ నుండి అంతిమ సంస్కారాల నిమిత్తం అందజేసే రూ.10వేలను కుటుంబ సభ్యులకు స్వామిదొర అందజేశారు. టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ కుటుంబ సభ్యులు లాగా పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్లపాటి శ్రీనివాసరావు, ఉప్పల బ్రహ్మేంద్రరావు, యువ నాయకులు కొండపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పిల్లలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ చెక్కులు అందజేసిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, జనవరి 2 - ప్రభాతవార్త:**
ఐఐటిలో విద్యారత పొందిన ఉద్యోగుల పిల్లల ఫీజు రియంబర్స్మెంట్ చెక్కలను ఏరియా జీఎం శాలెంరాజు అందజేశారు. కొత్తగూడెం ఏరియాలోని జికేఓసిలో హెడ్ ఓవర్ మెన్ గా పనిచేయుచున్న విజయగిరి శ్రీనివాస్ కుమారుడు విజయగిరి సంతోష్ ఐఐటి ముంబైలో కెమికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. అతనికి నాలుగో సంవత్సరం ఎనిమిదవ సెమిస్టర్‌కు గాను లక్ష రూపాయల చెక్కును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గురువారం తన కార్యాలయంలో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎంతో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, సీనియర్ పిఓ మజ్జి మురళి పాల్గొన్నారు.

## డివైడర్ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం

వైరా, జనవరి02,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురు సమీపంలో ఉన్న డివైడర్‌ను పగులగొట్టారు. ఎందుకు పగులగొట్టారు అనే దానిపై మున్సిపాల్ అధికారులు ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణును వివరణ అడుగగా డివైడర్ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని మరల పగులగొట్టిన డివైడర్ మరమ్మత్తులు చేపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి కూడా చేశారు. డివైడర్‌ను ఎలాంటి అమనుతలు లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా పగులగొడితే చట్టపరంగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి కేసులు పోలీసులకు ఫిరానయదు చేస్తామని తెలిపారు.

## చైనా మాంజా దారాలు అమ్మితే చర్యలు : ఎస్సై రవి

జూలూరుపాడు ప్రభాతవార్త:



ాంజా దారాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై బాదావత్ రవి పేర్కొన్నారు గురు వారం సాయంత్రం మండల కేంద్రంలోని ఫాన్సీ దుకాణాలు గాలిపటాలు విక్రయించే దుకాణాలలో తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు షాపులలో అమ్ముతున్న దారాలను పరిశీలిం చారు అనంతరం ఆయన మాట్లాడుతూ గాలిపటాల కొరకు చైనా మాంజా దారాలను అమ్మ వద్దని ఆయన హెచ్చరించారు మాంజా దారాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు చైనా దారాలు పక్షజాతికి వాహనదారులకు ప్రజల ప్రాణాలకు ప్రమాదకరం అందువలన ప్రభుత్వం నిషేధింపబడిన చైనా మాంజా దారాలను అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ దై వా దీనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మహిళ హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి

## ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

కారేపల్లి ప్రభాతవార్త

మాదారం: దేశంలో మహిళల హక్కుల కోసం భర్తతో కలిసి పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని కారేపల్లి మండల ఐద్వా కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. గురువారం సింగరేణి మండలం మాణిక్యారంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ కులం, లింగ వివక్షత సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతులుగా గుర్తించి వాటికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాడన్నారు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి మదటి మహిళ పాఠశాలను ప్రారంభించి ఆదర్శంగా నిలిచారన్నారు. సావిత్రిబాయి జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళలు హక్కులకోసం పోరాటాలలోకి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో మాణిక్యరం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర జ్యోతి, పాతర్ల సునిత, మేకల స్వరూపరాణి, కరపటి సీతమ్మ, పాయ వరలక్ష్మి, చల్లా మల్లమ్మ, కొండబోయిన రమ్య, పాతర్ల భవాని, అజ్మీర విజయ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన



ఎర్రుపాలెం, జనవరి 1, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మండల పరిధిలోని మామునూరు నుంచి లక్ష్మీపురం వరకు నూతనంగా నిర్మించనున్న బైపాస్ రోడ్డు పనులకు గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క ఎర్రుపాలెం మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, మారాబత్తుల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలి



ఎర్రుపాలెం, జనవరి 1, ప్రభాతవార్త:

పాఠశాలల అభివృద్ధికి దోహదపడాలని మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్ సూచించారు. పీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మదన్‌మోహన్‌రెడ్డి, ఎం.బాబూరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, సంగిరెడ్డి, నాగరాజు, చిన్నప్ప, అప్పలరాజు, రమేష్, పిలీప్, మధుసూదన్‌రెడ్డి, శ్రావణి, రాఘవ, శ్రీనివాసరెడ్డి, అప్పిరెడ్డి, ఎల్.శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, నర్సింహారావు, నిహాల్ సాంబయ్య, వెంకటనారాయణ, గోపికృష్ణ, వి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కోరం కనకయ్యను మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్ తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు వారు ఎమ్మెల్యే కనకయ్యకు తెలిపారు.ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## దళిత బంధు ఇప్పిస్తానని మోసగించిన ముగ్గురిపై కేసు నమోదు

కారేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

గత ప్రభుత్వం ప్రవేశపెట్టినదళిత బంధు ప్రభుత్వ పథకంలో లబ్ధిదారునిగా చేర్చుతా అని మోసగించిన ముగ్గురు వ్యక్తులపై బాధితుడు ఎర్రబెల్లి సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం వారిపై కేసు నమోదు అయినట్లు కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సుమన్ అనే వ్యక్తి దగ్గర దళిత బంధు స్కీములో పైకం ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన బానోత్ వీరన్న అశోక్ బానోతు సీత్యాలు మోసం చేశాడని బాధితుడు తెలిపారన్నారు. దీనికి సంబంధించి వారు 2 లక్షల 40 వేల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు బాధితుడు తెలపారు ఈ విషయమై గుంపల్లిగూడెం కి చెందినటువంటి బానోతు వీరన్న భానుతు అశోక్, బానోతు సీత్య లపై కేసు నమోదు అయినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అదేవిధంగా వీరు ఇతన్నె కాకుండా మరి కొంతమంది దగ్గర కూడా ఇదే విధంగా దళిత బంధు ప్రభుత్వ పథకంతో పలువురిని మోసం చేసినట్టుగా సమాచారం ఉందని తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పునాది దశలోనే నిలిచిపోయినపాఠశాల నిర్మాణం



కారేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని రొట్ట మాకు రేవు గ్రామంలో రెండేళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన మన ఊరు మనబడి పాఠశాల భవన నిర్మాణం పునాది దశలోనే నిలిచిపోయింది. సుమారు. 23 లక్షల వ్యయంతో రెండు గదుల నిర్మాణాన్ని చేపట్టిన ఎస్ఎంసి చైర్మన్ వేపే రాంబాబు పనులను ప్రారంభించాడు. ఐదు లక్షల రూపాయల వ్యయంతో పునాది దశ నిర్మించాడు. దానికి సంబంధించిన బిల్లు కోసం అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగిన నిర్మాణపు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపేశాడు. దీంతో యుపిఎస్ పాఠశాల విద్యార్థుల కోసం చేపట్టిన భవన నిర్మాణం పునాదశలో నిలిచిపోవడంతో ఇది ఎప్పటికీ పూర్తవుతుందోనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని బాధితుడు కోరుతున్నాడు. రావలసిన బిల్లులు చెల్లిస్తే పనులు పూర్తి చేస్తా: నని రాంబాబు తెలిపారు.

## రాములు కుటుంబానికి ఆర్థికసాయం



కారేపల్లి,జనవరి 02( ప్రభాతవార్త)

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెంది కోయిల రాములు కుటుంబాన్ని గురువారం జిల్లా మోకు దెబ్బ కమిటీ పరామర్శించి,ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందజేశారు.మోకు దెబ్బ మండల ఉపాధ్యక్షులు కోయిల శ్రీనుగౌడ్ అధ్యక్షతన సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావుగౌడ్,మండల అధ్యక్షుల పోలగాని శ్రీనివాస్ లు మాట్లాడుతూ మోకు దెబ్బ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఈ మండలంలో పేదలుగా ఉన్న గౌడ జాతికి నిరంతరం అన్ని రంగాల్లో సహాయాన్ని అందించే దిశగా మోకుదెబ్బ పనిచేస్తుందని చెప్పారు.కాగా బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్ల శ్రీను గౌడ్,మోకు దెబ్బ కారేపల్లి కార్యదర్శి రమేష్ గౌడ్,గౌడ జాతి కుల పెద్ద చంద్రయ్య,స్థానిక నాయకులు తుమ్మోజు రామమూర్తి,మోకు దెబ్బ మాదారం నాయకులు గడ్డం వెంకన్న గౌడ్,పబ్బుల రాములు గౌడ్,కోయిల శ్రీను గౌడ్,తదిరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ 58,116లువిరాళం



సత్తుపల్లి జనవరి 2 ప్రభాత వార్త

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి 7వ వీధిలో నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహాయంగా పట్టణానికి చెందిన ప్రముఖ తాపీ మేస్త్రి కంచేట్ రమేష్ సతీమణి దుర్గ అల్లుడు కురిల్ల వంశీ భార్య కోటేశ్వరి లు ముందుకొచ్చి రూ 58116 రూపాయలు గురువారం ఆలయ కమిటీ వారికి అందజేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చినటువంటి పై కుటుంబానికి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ రాగాల చంద్రారెడ్డి ఆలయ శాశ్వత చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి రాగల రమేష్ రెడ్డి కోశాధికారి లు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి శేష వస్త్రంతో దాతలను ఘనంగా సన్మానించారు.

## కందుకూరు పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు



వేంసూర్,జనవరి 2 ప్రభాతవార్త.

వేంసూర్ మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ ఏర్పాటు చేయడమైనది.పాఠశాలలో 48 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉండగా ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండి కోమలి మరియు ప్రధానోపాధ్యాయులు బొంతు.శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు రెహమాన్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## జి ఎస్ ఆర్ ఇన్సూరెన్స్ హబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి జనవరి 3 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్ లో ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గోలి శ్రీనివాసరెడ్డి ఏర్పాటుచేసిన జి ఎస్ ఆర్ ఇన్సూరెన్స్ హబ్బును ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు గురువారం ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాస్ రావు ఇమ్మెని ప్రసాదు ఎండి కమల్ పాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## విద్యార్థినీ విదార్థులకు నోట్ బుక్స్ పంపిణి



కల్లూరు, జనవరి 02, ప్రభాతవార్త

కల్లూరు మేజర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు కెస్ డెవలప్‌మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై హరిత, కళాశాల ప్రిన్సిపాల్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు





కల్లూరు, జనవరి 02, ప్రభాతవార్త

కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామానికి చెందిన గొల్లమందల గామయ్య ఇటీవల అనార్యోంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం వారి నివాస గృహానికి వెళ్ళి గాయయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని భార్య లక్ష్మి, కుమారుడు భాస్కర్‌రావు, కోడలు కళ్యాణి, తమ్ముళ్ళు ప్రసాద్, వెంకటేశ్వర్లులను సండ్ర పరామర్శించి, ఓదార్చి, సానుభూతి తెలిపారు. అలాగే ఇటీవల గ్రామంలో మృతిచెందిన పలు కుటుంబాలను సండ్ర పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్థులు పలు సమస్యలను సండ్ర దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కంపూడి కిషోర్, గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, శ్రీనివాసరావు, గోసు రమణయ్య, పైళ్ళ రాధాకృష్ణ, బొక్కా వెంకటేశ్వర్లు, దొడ్డపనేని రవి, పైళ్ళ విశ్వనాధం, కొమ్మినేని రాము, పైళ్ళ రామారావు, పరిగడుపు రామకృష్ణ, పలువురు రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్, టెక్స్టైల్స్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

సత్తుపల్లి జనవరి 3 ప్రభాత వార్త

సత్తుపల్లి పట్టణంలోని ఏంసూరు రోడ్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా నిర్మించిన శ్రీనిధి హాస్పిటల్ ను, పట్టణంలోని కొత్తూరు రాజా ఏర్పాటు చేసిన నూతన టెక్స్టైల్స్ షాప్ ను సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కె మహేష్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు గురువారం ప్రారంభించడం జరిగింది. అధునాతన అంగులతో నూతనంగా నిర్మించిన ఈ హాస్పటల్లో మెరుగైన వైద్య సేవలు అందించి పేరు తెచ్చుకోవాలని హాస్పటల్ యాజమాన్యాన్ని చైర్మన్ మహేష్ మరియు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు కోరారు. పట్టణంలో కొత్తూరు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షాపు 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేఎల్ఆర్ టెక్స్టైల్ గా ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీనిధి హాస్పిటల్, కొత్తూరు రాజా టెక్స్టైల్స్ యాజమాన్యాలు మున్సిపల్ చైర్మన్ కే మహేష్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు మల్లూరుఅంకం రాజు అమరవరపు కృష్ణారావు కౌన్సిలర్ షేక్ సాంద్ పాషా వల్లభనేని పవన్ వినుకొండ వెంకటేశ్వరరావు నరుకుల్ల శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి కె రామారావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## కేటీఆర్‌ను కలిసిన కనగాల వెంకటరావు



పెనుబల్లి, జనవరి 02, ప్రభాతవార్త

బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్‌ని పెనుబల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకటరావు హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు వెంకటరావు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మహబూబ్ అలీ సేవలు గుర్తుండిపోతాయి



కల్లూరు, జనవరి 02, ప్రభాతవార్త

ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్‌కు ఏసిడిపిఓ ఎస్‌కె. మహబూబ్ అలీ సేవలు గుర్తుండిపోతాయని డిడబ్ల్యూఓ రాంగోపాల్‌రెడ్డి అన్నారు. కల్లూరు ప్రాజెక్టు సిడిపిఓ నిర్మలజ్యోతి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ అలీ ఉద్యోగ విరమణ సమావేశంలో రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్‌లో వివిధ స్థాయిలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొందిన సిడిపిఓ హోదాలో ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. చేసే వృత్తిలో అందరి మెప్పు పొందిన విధంగా విశ్రాంత జీవితం కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందాలని, భగవంతులు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. అనంతరం స్త్రీ శిశు వికలాంగుల సంక్షేమ శాఖ వికలాంగులను ప్రోత్సహించేందుకు నాన్ బ్యాంకింగ్ స్కీం ద్వారా ఎంపిడిఓ కార్యాలయం ఎంపిక చేసిన మండల పరిధిలోని రావికంపాడు గ్రామానికి చెందిన వికలాంగ నిరుద్యోగి వల్లబోయిన నాగరాజుకు స్వతంత్రంగా వ్యాపారం నిర్వహించుకునేందుకు 50 వేల రూపాయల చెక్కును రాంగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ, ఏసిడిపిఓలు రత్తమ్మ, మెహరున్నీసాబేగం, కృష్ణశ్రీ, సూపర్‌వైజర్లు ఆఫీస్, మినిస్టిరియల్ స్టాఫ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలి



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు విద్యాభోదన చేయాలని నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు వెల్లడించారు. 2025 సంవత్సరంకు సంభందించిన టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీని గురువారం నేలకొండపల్లి లోని మానవ వనరుల కేంద్రం నందు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇవో బి.చలపతిరావు మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పని చేస్తారని ఆయన ప్రశంసించారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు అరవిందకుమార్, పద్మ, నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య, కోశాధికారి జ్యోతి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఎస్‌కే.నవాబ్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అరుణ, వేణు, నాగమణి, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన కాంగ్రేస్ నేత రావెళ్ళ

*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*



నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ నందు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పాలేరు డివిజన్ కాంగ్రేస్ నాయకుడు, మూటాపురం పిఏసిఎస్ మాజీ డైరక్టర్ రావెళ్ళ కృష్ణారావు కల్సి పూలబొకేను అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పరస్పరం వారు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుపోయి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

2025 సంవత్సరంకు సంభందించి టిపిటిఎఫ్ క్యాలెండర్, డైరీని గురువారం నేలకొండపల్లి లోని మానవ వనరుల కేంద్రం వద్ద స్దానిక మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంఇవో బి.చలపతిరావు, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంగళరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.రామారావు, కార్యదర్శులు చీనా, రామారావు, ఉపాధ్యక్షులు గణేష్, రవి, వీరబాబు, జిల్లా కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, ప్రతినిధులు జ్యోతిర్మయి, వాణిశ్రీ, సరిత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల స్ధావరంపై పోలీస్‌ల దాడి

*ములకలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త:*

మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్ధావరంపై పోలీస్‌లు గురువారం దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని నల్లమూడి గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ సిబ్బందితో దాడులు చేశారు.

## సిపి సనీల్‌దత్‌ను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నేతలు



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంలో జరిగిన ఆర్యవైశ్య వృద్ధ దంపతుల ధారణహత్యను త్వరితగతిన చేధించి బాధ్యులైన నిందితులను అరెస్టు చేయడంలో పోలీస్ యంత్రాంగం చేసిన కృషికి కృతజ్ఞతాభావంతో నేలకొండపల్లి పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు గురువారం ఖమ్మం నగరంలోని పోలీస్ కమీషనర్ కార్యాలయంకు వెళ్ళి సిపి సునీల్‌దత్‌ను మార్యద పూర్వకంగా కల్సి పూలబొకేను అందజేసి, శాలువా కప్పి ఘనంగాసన్మానించారు. హత్య కేసులో నిందితులను పట్టుకున్నందకు పోలీస్ డిపార్ట్‌మెంట్ చేసిన కృషి పట్ల ప్రజలలో పూర్తిగా నమ్మకం కల్గిందని వారు చెప్పారు. ఈ సందర్భంగా సిపి సనీల్‌దత్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏవిషయాలు తెలియజేయవద్దని ఆయన అన్నారు. లోకల్, నాన్‌లోకల్ ఐడెంటిని చూడకుండా ఇళ్ళు కిరాయికి ఇవ్వవద్దని ఆయన చెప్పారు. ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసుశాఖకు తెలియజేయాలని ఆయన చెప్పారు. అంతకు మందు నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు స్దానిక ఎస్సై పి.సంతోష్‌కు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలబొకే అందచేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ , మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు యర్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ఈ నెల 6వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపలి లోని సిపిఎం కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు అనేక రకాల ఆర్ధిక ఇబ్బందులతో పై చదువులు కొనసాగించలేక పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యాభ్యాసం మధ్య లోనే మానేస్తున్నారని ఆయన చెప్పారు. విద్యాభ్యాసాన్ని మధ్యలోనే మానేసి నిరుద్యోగులుగా ఉన్న యువతి, యవకులు బేసిక్ కంప్యూటర్ శిక్షణ తీసుకోవడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ శిక్షణా శిభిరాన్ని కోదాడకు చెందిన ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. విశిష్ట అతిధిగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు యార్లగడ్డ కిరణ్‌చంద్ర హాజరౌతారని ఆయన అన్నారు. ఈ శిభిరాన్ని నిరుద్యోగ, యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు రచ్చ నర్సింహరావు, బెల్లం లక్ష్మీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఒరుగంటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రజా సమస్యల పరిష్కారమే 'వార్త' ధ్యేయం -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి



*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారమే 'వార్త' పత్రిక ధ్యేయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'వార్త' దినపత్రిక చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. 'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి వి.నాగేశ్వరి, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, స్దానిక 'వార్త' రిపోర్టర్ అత్తులూరి హనుమంతరావు, వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్ జి.భాస్కర్, సిబ్బంది రాజపుత్ర సత్యనారాయణపింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసం కల్గి స్వశక్తితో ఎదగాలి

*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*




దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసం కల్గి స్వశక్తితో ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసలసీతారాములు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ఎస్‌ఆర్డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్ద ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి శిక్షణ పై మార్గదర్శిక ప్రణాళికా సమావేశం టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ దివ్యాంగులు శిక్షణ ద్వారా వ్యాపార నైపుణ్యాన్ని పెంచుకుని ఆర్ధికంగా బలోపేతం కావాలని ఆయన చెప్పారు. ఎస్ఆర్డిఎస్ సంస్ద డైరక్టర్ రాంబాబు మాట్లాడుతూ దివ్యాంగులు వ్యాపార సామర్ధ్యాన్ని పెంచుకునేందుకు ఏర్పాటు చేసిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆర్‌ఎస్‌ఈటిఐ సీనియర్ ఫ్యాకల్టీ వహీద్‌పాషా, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ఎస్ఆర్డిఎస్ ప్రతినిధి ధరావత్ జానకిసాయికిరణ్, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎనేబుల్ కమిటి ప్రతినిధులు, వంద మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## వెంకటచారిని పరామర్శించిన సిపిఎం నేతలు

*నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేలకొండపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు కోడూరి వెంకటాచారిని గురువారం నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, ఎం.సత్యనారాయణరెడ్డి వెళ్ళి పరామర్శించారు. వెంకటాచారి త్వరగా కోలుకుని సిపిఎం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని వారు కోరారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్**




**ఖమ్మం, జనవరి 2, ప్రభాతవార్త :**
మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో సేవలు శ్లాఘగనీయం

**క్రైమ్ ఖమ్మం జనవరి 2 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన సేవలు స్లాగనీయమని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు బి వెంకన్నను పూలమాలలు శాలవుతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతయుతమైన పనితీరుకు నిదర్శనం అన్నారు బావి జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుతూ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఆర్మీ రిజర్డు ఏసిపి సుశీల్ సింగ్ హోంగార్డు ఆర్ఐ సురేష్ ఖమ్మం జిల్లా హోంగార్డు ఆఫీసర్ సంక్షేమ సంఘం ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రేపు ఖమ్మం కు డాక్టర్ కేఏ పాల్ రాక

**సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సదస్సు**

**మీడియాతో ముఖాముఖి**

**ఖమ్మం జనవరి 2, ప్రభాత వార్త :**
ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు...ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు, మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ సామాజికవర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వరాహావతారంలో వరాలిచ్చిన రామయ్య

**-తన్మయత్వంతో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు నరసింహావతారంలో స్వామి వారి దర్శనం**





**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని మూడవ అవతారమైన వరాహావతారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనమిచ్చి వరాలిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు కూర్మావతార విశిష్టతను వివరించారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-తన్మయత్వంతో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. గురువారం స్వామి వారి దేవస్థానం ఆవరణం నుంచి మిథిలాస్టేడియంకు వస్తున్న తరుణంలో స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన శ్రీకృష్ణ ప్రేమ కోలాట భజన మండలి బృందం ప్రదర్శించిన కోలాట నృత్యం ఆకట్టుకుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన కాకర్ల హనుమంతరావుచే శ్రీసీతారామ కళ్యాణం –హరికథను మిథిలాస్టేడియంలో ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు విశాఖపట్నంకు చెందిన జయంతి నాగవల్లిక, శ్రీశారద నర్తన నిలయం తరుపున కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించింది. 5.30 గంటల నుంచి 6 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన జ్యోత్స్న విక్కిరాల కూచిపూడి నృత్యం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు వరంగల్‌కు చెందిన పీ.విజయలక్ష్మి భక్తి సంగీతం, 6.30 నుంచి 7 గంటల వరకు భద్రాచలంకు చెందిన నాట్య భారతి అకాడమీ తరుపున బీ.లేఖశ్రీ కూచిపూడి నృత్యప్రదర్శన,7 గంటల నుంచి 7.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన గాయక అకాడమీ తరుపున డీ.భీమసేనరావుచే భక్తి సంగీతం, 7.30 నుంచి 8 గంటల వరకు కరీంనగర్‌కు చెందిన బీ.స్వప్నలత, జ్యోష్విక నాట్యకళాక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు చెన్నైకు చెందిన మణిపావనిచే భక్తి సంగీతం, 8.30 నుంచి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన సీహెచ్.కొండలరావు, అభినయ కూచిపూడి నాట్యాలయం తరుపున కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస కళ్యాణం – నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.

**-నేడు నరసింహావతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శుక్రవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారం నడివి స్వల్పకాలికమైన ... భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని వేదపండితుల ఉవాచ.